

16వ పేజీలో...

## అనుమతిలేని ఆస్పత్రులు, ల్యాబ్‌లపై చర్యలు తీసుకుంటాం

- డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 31, ఆగస్టు 2024 16 పేజీలు




# సింగరేణిలో బదిలీ వర్కర్లకు.. తీపి కబురు

**2,364 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణకు ఆమోదం**

**వీరిలో 243 మంది మహిళలు**

**త్వరలోనే ఉత్తర్వులు జారీ**

**సింగరేణి సీఎండీ బలరాం**

కొత్తగూడెం, ఆగస్టు 30 – ప్రభాతవార్త:
సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న 2,364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ సీఎండీ బలరాం నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూగర్భ గనుల్లో 190 మస్టర్లు, ఉపరితల గనులు విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 1వ తేదీ 2024 నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు 2వ పేజీలో...



16లో..

# ఇందిర మహిళా శక్తి యూనిట్లపై కలెక్టర్ సమీక్ష

ఖమ్మం, ఆగస్టు 30, ప్రభాతవార్త:
ఇందిర మహిళాశక్తి పథకం కింద చేపట్టిన వివిధ యూనిట్లను లబ్ధిదారులకు అందజేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ఇందిర మహిళాశక్తి యూనిట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ మండలాల వారిగా మహిళా శక్తి పథకం కార్యచరణ చేయాలన్నారు. స్థానికంగా ఉన్న డిమాండ్‌ను బట్టి యూనిట్ల ఎంపిక చేయాలన్నారు.



# గిరిజన పిల్లలకు ఐటీసీ చేయూత

**గిరిజన గురుకుల కళాశాల బాలికలు పదిమంది ఐటీసీ ఆర్థిక సహకారానికి ఎంపిక**

**ఐఐటీ, నీట్, స్పోర్ట్స్‌లో రాణించిన ఒక్కొక్కరికి రూ.25వేలు సహాయం**

**ఐటిడిఏ పీవో చేతులమీదుగా ఆర్థిక సహకారం అందజేత**

**బాలికలు ధైర్యంగా ఉంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

8లో..

## గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



- మండపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

16లో..



2వ పేజీలో...

## తండ్రిని చంపిన తనయుడు

- వివరాలు వెల్లడించిన సీఐ వినయ్‌కుమార్

పాల్వంచ క్రైం, ఆగస్టు 30 – ప్రభాతవార్త:
సొంత తండ్రినే కొడుకు కడతేర్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ మీడియాకు వెల్లడించారు.

## రాయపట్నం పిల్లల హత్యకేసులో తండ్రికి జీవితఖైదు

-తీర్పువెలువరించిన సత్తుపల్లి సెషన్స్‌జడ్జి

-వివరాలు వెల్లడించిన మధిర సిఐ మధు

మధిర, ఆగస్టు 30 ప్రభాతవార్త
తన సొంత పిల్లలను భార్యపై ఉన్న కోపం అనుమానంతో హత్యచేసిన సంఘటనలో తండ్రికి శుక్రవారం సత్తుపల్లి 6వసెషన్స్ జడ్జి ఎం.శ్రీనివాస్ యావజ్జీవశిక్షతో పాటు జరిమానాను విధిస్తూ తీర్పువెలువరించారు. ఈమేరకు కేసుకు సంబంధించిన వివరాలు మధిర సిఐ డి.మధు వెల్లడించారు. రాయపట్నం గ్రామానికి చెందిన పార్శపు శివరాంగోపాల్, మార్తమ్మ అలియాస్ చిన్నమ్మాయిలు భార్యాభర్తలు, 2వ పేజీలో...

# పాఠశాల తెరవరు.. ప్రభుత్వానికి ఇవ్వరు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త
దుమ్ముగూడెం మండల కేంద్రంలోని లక్ష్మీనగరం గ్రామంలో సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలకు తాళాలు తీయక ఎన్నో రోజులు కావస్తుంది. ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలో కొన్ని రోజులు మాత్రమే పాఠశాల తలుపులు తెరుచుకున్నాయి. ఆ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల

2వ పేజీలో...



**-లక్ష్మీనగరంలోని సీఎస్ఐ పాఠశాల యాజమాన్య తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం**

**- ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల తెరిచింది కొన్ని రోజులే**

**-పేదలకు విద్య అందని ద్రాక్షేనా ..?**

# సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు

**(మొదటి పేజీ తరువాయి..)**

హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య డిపెండెంట్ ఉదోనయగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థలో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోందని, ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేసి జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోందన్నారు.

**– క్రమశిక్షణతో పనిచేయాలి : సీఎండీ బలరాం**

సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపద్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమవిక్షణతో పనిచేయాలని సీఎండీ అన్నారు. ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని, కానీ సింగరరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్ మజ్దూర్లుగా క్రమ బద్దీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కంపెనీ వ్యాప్తంగా కార్పోరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లెందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం1 ఏరియాలో 563 మంది, రామగుండం2 ఏరియాలో 50 మంది, రామగుండం3, అడ్రియాలా ప్రాజెక్టు ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లి ఏరియాలో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నట్లు చెప్పారు.

# పాఠశాల తెరవరు... ప్రభుత్వానికి ఇవ్వరు

**(మొదటి పేజీ తరువాయి..)**

భవిష్యత్తు అగమ్యగోచరంతో తయారైంది. సీఎస్ఐ యాజమాన్యంలో నడుస్తున్న లక్ష్మీనగరంలోని సీఎస్ఐ పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులు లేక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం ఆ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు పదవి విరమణ చేయడంతో విద్యార్థులకు కష్టాలు మొదలయ్యాయి. సీఎస్ఐ పాఠశాల యాజమాన్యం సమీపంలో ఉన్న దుమ్ముగూడెంలో సీఎస్ఐ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఇంచార్జ్‌గా నియమించింది. అప్పటి నుంచి పాఠశాల మనుగడ కుంటు పడుతూ చివరికి తాళాలు తెరుచుకోలేని పరిస్థితిలో ఉంది. సుమారు 40 మంది పేద విద్యార్థులు ఆ పాఠశాలలో చదువుతుండగా పాఠశాల తెరుచుకోకపోవడంతో కొంతమంది విద్యార్థులు విద్యను పసిప్రాయంలోనే విద్యకు దూరం అవ్వగా మరికొంతమంది ఆర్థిక స్తోమతను బట్టి వారి తల్లిదండ్రులు సమీప ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారు. మండల కేంద్రమైన లక్ష్మీ నగరంలోనే ప్రాథమిక విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు ఈ దుస్థితి ఏంటని తల్లిదండ్రులు వాపోతున్నారు. సీఎస్ఐ యాజమాన్యం పాఠశాలను నడుపకపోగా ప్రభుత్వానికి కూడా అప్పజెప్పకపోవడంతో అలంకారం ప్రాయంగానే ఆ పాఠశాల మిగిలిపోయింది.

**–సీఎస్ఐ పాఠశాలలన్ని ఇదే పరిస్థితి**

దుమ్ముగూడెం మండలంలోని గతంలో సీఎస్ఐ పాఠశాల యాజమాన్యం విద్యార్థులను భవిష్యత్తును పలు పాఠశాలలను ఏర్పాటు చేసింది. చాలా సంవత్సరాల పాటు పాఠశాలలో పాటు సక్రమంగా నడిచాయి. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆయా పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రిటైర్డ్‌మెంట్ కాగా .. కొత్తగా యాజమాన్యం కానీ, ప్రభుత్వం కానీ ఎవరిని నియమించలేదు. విద్యాబోధన చేయాల్సిన ఉపాధ్యాయులు లేక అరకొర ఉపాధ్యాయులతో పాఠశాలను నెట్టుకొచ్చే పరిస్థితి ఉంది. పాఠశాలల శిథిలావస్థకు చేరి కూలిపోవడంతో దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి, పాతదంతెనం, వర్క్‌షాపు లక్ష్మీనగరం పాఠశాలలు మూత పడ్డాయి. ఇదిలా ఉండగా ఎం.కాశీనగరం, పాత మారేడుబాకలో ఉన్న పాఠశాలలు సీహెచ్ఐ పాఠశాలలకు ప్రభుత్వానికి అప్పగించగా ప్రభుత్వం అక్కడ నూతనంగా నిధులు మంజూరు చేసి పాఠశాల భవన నిర్మాణం చేపట్టింది.

**–లక్ష్మీనగరం పాఠశాలను ప్రభుత్వానికి అప్పగించాలి**

లక్ష్మీనగరంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల నడపలేక మూతపడ్డ తరుణంలో ఆ పాఠశాలను ప్రభుత్వంకు అప్పగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇటు యాజమాన్యం నడుపక, అటు ప్రభుత్వానికి అప్పజెప్పక విద్యార్థుల భవిష్యత్తును సీఎస్ఐ యాజమాన్యం నాశనం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర స్వరంతో ఆరోపిస్తున్నారు. తమ పిల్లలకు ప్రైవేటు పాఠశాలలకు పంపిచే స్తోమత తమకు లేకపోవడంతో సీఎస్ఐ పాఠశాలకు పంపిద్దామంటే అక్కడ పాఠశాల పరిస్థితి దయనీయంగా ఉందని, విద్యాబుద్ధులునేర్పించే ఉపాధ్యాయులు లేక తమ విద్యార్థులకు విద్య అందక భవిష్యత్తే ప్రశ్నార్థకంగా తయారైందని తల్లిదండ్రులు వాపోతున్నారు. లక్ష్మీనగరంలోని సీఎస్ఐ పాఠశాలను తక్షణమే ప్రభుత్వానికి అప్పగించి పాఠశాలను పునఃనిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం ప్రోత్సహకాలను అందిస్తున్నా పాఠశాల నడపలేని దుస్థితిలో యాజమాన్యం ఉంది. పేరు సీఎస్ఐ యాజమాన్య పాఠశాల అయినా ప్రభుత్వ పరంగా విద్యార్థులకు ప్రోత్సహకాలన్ని అధికారులు పంపిస్తున్నా పాఠశాలను సక్రమంగా నడపలేనిపరిస్థితిలో సీఎస్ఐ యజమాన్యం అత్యంత ధయనీయమని పరిస్థితి. ప్రభుత్వపరంగా యూనిఫా, పాఠ్యపుస్తకాలు, మధ్యాహనన భోజన పథకం తదితన ప్రభుత్వ ప్రోత్సహకాలువిద్యశాఖ ద్వారా ఆ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న పాఠశాల నిర్వహణ చేయలేని దుస్థితిలోసీఎస్ఐ పాఠశాల ఉంది. ఎంతో మంది పేద విద్యార్థుల భవిష్యత్తు పసిప్రాయంలోనే విద్యను అందించకుంటా కాలయాపన చేస్తున్న సీఎస్ఐ పాఠశాలల యాజమాన్యాలను పలువురు యాజమాన్యలు ప్రభుత్వానికి అప్పగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

**–దుమ్ముగూడెం సీఎస్ఐ పాఠశాలను ఆదుకున్న పూర్వవిద్యార్థులు**

దుమ్ముగూడెం గ్రామంలో కూడా సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల తీరు ఇదే పరిస్థితి ఉండేది. కానీ పరిస్థితి గమనించి ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ తాము చదువుకున్నపాఠశాల మూత పడకూడదనే ఉద్దేశ్యంతో సుమారు రూ.10లక్షల నుంచి రూ.12లక్షలు వెచ్చించి శిథిలా వస్థ పాఠశాల స్థానంలో నూతన భవనాన్ని నిర్మించారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించారు. దీంతో ఆ పాఠశాల మూత పడకుండా నడిపించుకున్నారు.

# గుగుల్ మ్యాప్‌తో రహదారి లేని అటవీ మార్గంలో ఇర్కుపోయిన లోడులారి

**రివర్స్‌గేర్‌తో 6 కిలోమీటర్లు వెనకకు వచ్చిన లారి**

**మా పరిష్థితులు పట్టించుకోండి మహా ప్రబో- లబోదిబోమంటున్న వాహనదారులు**

**ఆళ్లపల్లి అగష్టు 30 ప్రభాతవార్త**

ఖమ్మం బద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లాల పట్టణ ప్రాంతాల నుండి గుగుల్ మ్యాప్ తో కరకగూడెం మణుగూరు ఏడూళ్ళబయారం పినపాక జానంపేట వెళ్ళాలంటే రూట్ మ్యాప్‌తో ఆళ్ళపల్లి మండలం మర్కోడు గ్రామాల మీదుగా అటవి ప్రాంతం నుండి చూపెట్టడంతో వాహణ దారులు గుగుల్ మ్యాప్ తో కొత్తగూడెం నుండి మర్కోడు వరకు 50





కిలో మీటర్లు వరకు సింగిల్ బీటి రోడ్డులో ఆళ్ళపల్లి మర్కోడు వరకు రూట్ మ్యాప్ ద్వారా భాగానే వచ్చిన మర్కోడు నుండి కరకగూడెం మార్గ మద్యలో ఓఎల్డ్ఎఫ్ అడవి ఉండటంతో 14 కిలో మీటర్లు బీటి రోడ్డు లేక పోవడంతో వచ్చిన వహనాలు ఇరుక్క పోయి మళ్లి పట్టన ప్రాంతాలకు వెళ్లి వాళ్ల గమ్యానికి చేరుకోవల్సిన దుష్టితి ఎర్పడుతుంది. వాహనదారులు రెండు జిల్లాల నుండేకాదు ఆంద్ర ప్రదేశ్ నుండి విజవాడ వివిద పట్టాణాల నుండి కరకగూడెం మణుగూరు ఏడూళ్ళబయారం పినపాక జానంపేట గుగుల్ మ్యాప్‌తో వెళ్ళాలంటే ఆళ్లపల్లి మర్కోడు గ్రామాల నుండి కరకగూడెం వెళ్లి అక్కడ నుండి వివిద పట్టణాలకు గమ్యాలకు చేరుకోవచ్చు కాని మర్కోడు కరకగూడెం మార్గమద్యలో పారేస్ట్ అనుమతులు లేక బీటి రోడ్డులేకపోవడం ప్రజలకు వాహదారులకు తెలియని ప్రాంతాలనుండి ఈ గుగుల్ మ్యాప్‌తో ఆళ్లపల్లి మర్కోడు గ్రామాల మీదుగా చూపెట్టడంతో పట్టణప్రాంతాల నుండి వందల కిలో మీటర్లు ప్రయాణం చేసి చివరకు గుగుల్ మ్యాప్‌తో అటవి ప్రాంతంలో ఇరుక్క పోవడంతో గచ్చంతరంలేక తిరిగి పట్టణ ప్రాంతాలకు చేరుకోని వాళ్ల గమ్యానికి చేరుకుంటారు. చిన్న వాహనాలైతే తిరిగి వెల్లవచ్చు కాని టర్బో లారీలు ఈ గుగుల్ వ్యాప్‌తో లోడుతో వెళ్లి ఇరుక్కపోయి నాన అవస్థలు పడిన సందర్బాలు ఎన్నోఉన్నాయి గురువారం 29వ తారీఖున టర్బోలారి లోడ్‌తో విశాఖపట్నం నుండి గుగుల్ మ్యాప్‌తో మణుగూరు పట్నం మీదుగ జానం పేట వెళ్లాలి కాని విశాఖపట్నం నుండి బద్రాద్రి జిల్లా కేద్రం చేరుకోగానే గుగుల్ మ్యాప్ ఎజేన్సీ మండలం ఆళ్ళపల్లి మర్కోడు గ్రామాల మీదుగా చూపెట్టడంతో మర్కోడు కరకగూడెం మర్గంలో 14 కిలో మీటర్లు బీటి రోడ్డు లేక పోవడం లోడుతో ఉన్న టర్బోలారి ఇరుక్కపోవడంతో జేసీబి సహాయంతో లోడుతో ఉన్న లారిని బయటకు తీసి తిరిగి రావగానికి వీలు లేక 6 కిలో మీటర్లు రివర్స్ గేర్ తో వెనకకు వచ్చి జిల్లా కేద్రం నుండి జానంపేట గమ్యానికి చేరుకున్నది దయచేసి జిల్లా అదికార యంత్రాంగం ఈ గుగుల్ మ్యాప్‌తో వచ్చిన వహనాలు ఇరుకులో పడకుండా అనిచెట్టిపల్లి ఇల్లందు రోంపేడు జంక్షన్‌లవద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని లేదా ఈ గుగుల్ మ్యాప్ ద్వారా వాహనాలు గమ్యానికి చేరుకోవాలంటే 14 కిలో మీటర్లు బీటి రోడ్డు మంజూరు చేయాలని ఈ రహదారి గుండా వాహనదారులు ప్రజలు ఆళ్లపల్లి మండలం మీదుగా వరంగల్ మేడారం మణుగూరు పట్టన ప్రాంతాలు చేరుకోవచ్చని వహనదారులు ప్రజలు వాపోతున్నారు జిల్లా కలెక్టర్ పినపాక నిమోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టి పెట్టి బీటి రోడ్డు లేకపోవడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడకుండా చేయాలని వహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# రాయపట్నం పిల్లల హత్యకేసులో తండ్రికి జీవితఖైదు

**(మొదటి పేజీ తరువాయి..)**

వీరికి ఇరువురు పిల్లలున్నారు. భార్యాభర్తల మధ్య నెలకొన్న ఆర్థిక,సాంసారిక విషయాలలో ఇరువురిమద్య పలుమార్లు గొడవలు జరగడం,నిందితుడైన భర్త మద్యానికి బానిసగామారి చిత్రహింసలకు గురిచేస్తుండడంతో చిన్నమ్మాయి భర్తకు దూరంగా తన పిల్లలతో కలిసి ఇదేగ్రామంలోని పుట్టింటివద్ద ఉంటూ కూలిపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నది. భార్యపై ధ్వేషాన్ని పెంచుకున్న నిందితుడు గతేడాది జూలై10న భార్య ఇంట్లోలేని సమయంలో ఇంటికి వచ్చిన నిందితుడు స్కూల్‌కు వెళ్ళిన పిల్లలు రామకృష్ణ(8),ఆరాధ్య(6)లను బడినుండి మాయమాటలతో తీసుకుని తన పాత ఇంటికి తీసుకువెళ్ళి దారుణంగా హత్యచేసి పారిపోయాడు. పిల్లల కోసం వెతికిన చిన్నమ్మాయి స్థానికులతో కలిసి అనుమానం తో నిందితుని ఇంటికి వెళ్ళి చూడగా, పిల్లలను చంపి దుప్పట్లలలో చుట్టిఉండడాన్ని చూసి కన్నీరుమున్నీరైంది. విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో నాటి మధిర పట్టణ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్ కేసునమోదుచేసారు. దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్‌ను దాఖలుచేసారు. ఈకేసులో సిఐ మధు పర్యవేక్షణలో టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య ఆద్వర్యంలో కోర్టులో సాక్ష్యాలను ప్రవేశపెట్టడం, నేరం కుసంబందించి అన్ని అంశాలను నిందితున్ని దోషిగా రుజువుచేయడంతో జడ్జి నిందితునికి యావజ్జీవకారాగారశిక్షను విధించారు. అలాగే సెక్షన్ 498(ఎ) మేరకు మరో 6నెలల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానాను విధించారు. కేసును పబ్లిక్‌ప్రాసిక్యూటర్ ఎం.అబ్దుల్‌భాష వాదించగా, కోర్టు హెచ్‌సి ఎన్‌వి.రామారావు, పిసి తొమ్మంద్రుశ్రీనులు సహకరించారు.

# తండ్రిని చంపిన తనయుడు

**(మొదటి పేజీ తరువాయి..)**

పాల్వంచ శేఖరంబంజర్‌కు చెందిన బోడా రాందాస్ (47) ఈ నెల 26వ తేదీన మద్యాహ్నం 12 గంటల సమయంలో అనుమానాస్పదంగా మృతి చెందాడు. తన తండ్రి మృతిపై అనుమానం ఉందని మృతుడి కుమార్తె వాంకుడోత్ ఉమ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు అసలు విషయాన్ని బయటపెట్టారు. తన భార్య పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడనే కోపంతో తన తండ్రిని కొడుకునే కడతేర్చినట్లు తెలిసింది. మృతుడి కుమారుడు బోడా చంటిని పోలీసులు అరెస్టు చేసి విచారించగా తానే నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. జుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు.

# అడివి రామారం గ్రామాన్ని సందర్శించిన డీఎస్‌పి చంద్రభాను

**ప్రభుత్వ వైద్యదికారులుతో వైద్యశిబిరం ఎర్పాటు**

**ఆళ్ళపల్లి అగష్టు 30 ప్రభాతవార్త:**

మండల కేంద్రలోని అడివిరామారం గ్రామాన్ని డీఎసీ చంద్రభాను శుక్రవారం సందర్శించారు వర్షాకాలం సమయంలో భూమి తేమగా ఉండటంతో అడివిప్రాంతంలో ఉండే గిరిజన ప్రజలకు దోమలు ఎక్కువ వృద్ధిచెందుతాయని డెంగ్యూ మలేరియా టైప్యాడ్ రోగాలు వస్తున్నాని పోలీస్ ఆద్వర్యలో వైద్యదికారులు రేవంత్ సఘమిత్ర హెల్త్ క్యాంపు ఎర్పాటు వారికి మందులు పండ్లు విధ్యుత్ సౌకర్యం కూడ సరిగ లేకసోవడంతో వారికి సోలార్ లైట్లు బ్రెడ్ పాకీట్లు పంపిణీ చేశామన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గిరజన ప్రజలు మీరు నిత్యం వ్యవసాయం పై ఆదారపడి జీవిస్తుంటారు మీరు ఇంత ఆరణ్యప్రాముులో ఉంటున్నారని మీకు మీము పోలీస్ శాఖనుండి ఏ సమస్యలు ఉన్న మీకు మా సహాయం ఉంటుందని కాని వేద్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులైన మీ సమస్య తీరుస్తామని మా దృష్టికి తీసుక రావాలని మీ పిల్లలను పనులకు తీసుక పోవద్దని మంచి చదువులు చదివించుకోని వారి భవ్యషత్తుకు దారి చూపించాలని వారు అన్నారు. ఎవరైన కొత్తవ్యక్తులు వచ్చిన వారు తారసపడితే వెంటనే మాదృష్టికి తీసుక రావాలని ఎవరైన అసంఘికక కార్యక్రమాలకు పాల్పడితే కటినమైన శిక్షలు ఉంటాయని అవి గుర్తు పెట్టుకోని జాత్రగా ఉండాలని వారన్నారు.వైద్యదికారి రేవంత్ మాట్లాడుతూ వైద్యశాలకు దూరంగా ఉన్నారని ఎవరికై జ్వరం వచ్చిందటే వెంటనే వైద్యశాలకు వచ్చేవిదంగా చూడాని వారికి మైరుగైన వైద్యం అందిస్తామని ఎవరు ఇబ్బందులు పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఠాణా ఎస్ఐ రతీష్ గుండాల సీఐ ఎస్ఐ రవిందర్ రాజమౌళి వైద్యసిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# కాలువలో వరద ఉధృతికి మునిగిన హెల్పర్

**- వర్క్ ఇన్స్పెక్టర్ సహాయంతో ప్రాణాల నుండి బయటపడ్డ వైనం**
**- కాలువలో దిగే పనులకు స్వస్తి చెప్పాలని అధికారులకు హెల్పర్లు విజ్ఞప్తి**





**తల్లాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త**

తల్లాడ ఎన్ఎస్పి సబ్ డివిజన్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్న కోటా శ్రీనివాసరావు కల్లూరు సబ్ డివిజన్‌లో కాలువలో అడ్డీలను తొలగిస్తుండగా వరద ఉధృతికి కాలువలో మునిగిపోగా వర్క్ ఇన్స్ పెక్టర్ వద్ద ఉన్న తుండు సహాయంతో ప్రాణాలతో బయటపడ్డ సంఘటన శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... తల్లాడ తహాశీల్దార్ కార్యాలయంలో సుదీర్ఘ కాలం పాటు తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన వీఆర్ఏ ఉద్యోగం చేస్తుండగా గత ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో శ్రీనును తల్లాడ ఇరిగేషన్ కార్యాలయంలో హెల్పర్‌గా నియమించారు. అతనికి ఈత రాదు. ఇటీవల ఏన్కూరు ప్రధాన కాలువకు ప్రభుత్వం నీరు విడుదల చేయడంతో శ్రీనుని అధికారులు కాలువలోకి దింపి అడ్డీలు తొలగించాలని ఒత్తిడి చేయడంతో గత్యంతరం లేని పరిస్థితిలో అడ్డీలను తొలగిస్తుండగా ఒకేసారి వరద ఉధృతి అధికంగా రావడంతో నీటి ప్రవహాంలో శ్రీను మునిగిపోతుండగా గమనించిన వర్క్ ఇన్స్ పెక్టర్ తన వద్ద ఉన్న తుండును అందించడంతో గాయాలతో శ్రీను ప్రాణాలతో బయటపడ్డారు . ఏది ఏమైనా ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాలకు ఓ హెల్పర్‌కు జరగరానిది ఏదైనా జరిగినట్లయితే ఆ కుటుంబానికి అధికారులు బాధ్యత వహించే వారా అని తోటి సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. మొన్నటి వరకు కాలువల మీద ఉన్న చెత్తను, ముళ్ళ చెట్లను తొలగించిన అధికారులు తాజాగా నీరు విడుదల కావడంతో గతంలో ఏనాడు చేయని పనులను తమతో చేయిస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇరిగేషన్‌లో పనిచేస్తున్న హెల్పర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎన్ఎస్పి అధికారులు తమను కాలువలో దింపి అడ్డీలను తొలగించే కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని కోరుతున్నారు.

## బాధ్యతాయుతంగా పనిచేయాలి : ఎంఇఓ లక్ష్మి



**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

హోదాలు, పనిచేసే ప్రదేశాలు మారినప్పటికి చేస్తున్న ఉద్యోగం పట్ల నిబద్ధత కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్ష్మి అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం, నారాయణపురం పాఠశాలల్లో శుక్రవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశాలను ఎంఇఓ పరిశీలించారు. ఈ సందర్భంగా బదిలీ, పదోన్నతులపై వివిధ పాఠశాలలకు వెళ్ళిన వారికి సన్మాన కార్యక్రమాని ్న నిర్వహించారు. అనంతరం ఎంఇఓ మాట్లాడుతూ ప్రతీనెల కాంప్లెక్స్ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని, మండలానికి మరియు జిల్లాకు పంపాల్సిన నివేదికలను ఎప్పటిప్పుడు సమగ్రంగా అందించేందుకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు పి ప్రసాద రావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలలో శుక్రవారం ర్యాగింగ్ నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక సిఐ కరుణాకర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాల్ని ఎంచుకొని దానికోసం పాటుపడుతూ ఇదే క్రమంలో తమ తల్లిదండ్రులను గుర్తుంచుకుంటే ఎవరూ కూడా ఎలాంటి చెడు కార్యాలు చేయరని అన్నారు. తోటి విద్యార్థిని, విద్యార్థులు సోదర సోదరీమణులుగా భావిస్తే ఈ యాంటీ రాగింగ్ అనేది అవసరం లేదని అన్నారు. ప్రతీ విద్యార్థి గొప్ప లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని తెలిపారు. అదే విధంగా సైబర్ క్రైమ్, డ్రగ్స్, నార్కొటిక్స్ గురించి వాటికి సంబంధించిన చట్టాల గురించి వివరించారు. అనంతరం కళాశాల డీన్ జె హేమంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కని నడవడిక కలిగి అందరితో కలిసి మెలిసి చదువుకోవడం ఆడుకోవడం చేస్తే ఏ రోజు ర్యాగింగ్ గాని, మిగతా చెడు ఆలోచనలు గాని రావని అన్నారు. ప్రతీ ఒక్కరూ అందరికి ఆదర్శంగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివరామకృష్ణ, కళాశాల అధ్యాపకులు మధుసూధన్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, రెడ్డిప్రియ, శ్రీనివాస్‌రెడ్డి, నాగాంజలి, శిరీష, జయమ్మ, కృష్ణతేజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణలకు పాల్పడితే చర్యలు



**కరకగూడెం,ప్రభాతవార్త**

చెరువులు ఆక్రమణలకు పాల్పపడితే చర్యలు తప్పవని కరకగూడెం తహాశీల్దార్ నాగప్రసాద్ అన్నారు.శుక్రవారం మండలంలోని భట్టుపల్లి, కలవలనాగారం,అనంతారం గ్రామాల్లోని చెరువులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలవలనాగారంలో 83వ సర్వే నెంబరులో ఊరకుంట చెరువులో 11 ఎకరాల్లో కొంత భాగం కబ్జాకు గురి అయిందని భట్టుపల్లి మట్లగూడెం చెరువు 11:35 గుంటలు ఉండగా అందులో పలువురు ఇల్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించామన్నారు.అనంతారం పంచాయతీలో 26 ఎకరాల ఊరచెరువులో సుమారు 10 మంది ఆక్రమణ చేసుకున్నట్లు తెలిపారు.త్వరలోనే మండలంలోని అన్ని చెరువులను పరిశీలించి ఆక్రమణదారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వ భూములు చెరువులు ఆక్రమించి అక్కడ నిర్మాణాలు చేపట్టినవారు వాటిని వెంటనే తొలగించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు హుస్సేన్,ప్రసాద్,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

## నేరాలు-దారుణాలు

### పంట పొలాల్లోకి కారు పల్టీ
### పలువురికి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్తః**

అజయ్‌తండా గ్రామ సమీపంలో శుక్రవారం ఒక కారు అదుపు తప్పి పల్టీ కొట్టి రోడ్డు ప్రక్కనే ఉన్న పంట పొలాలలోకి దూసుపోయింది. దీంతో కారులో ఉన్న పలువురికి తీవ్రంగా గాయాలైనట్లు గ్రామస్తులు చెప్పారు. ముదిగొండ మండలం లోని మల్లారం గ్రామంకు చెందిన కొందరు యువకులు చెరువుమాధారం గ్రామంకు వెళ్ళి తిరుగు ప్రయాణంలో అజయ్‌తండా గ్రామ సమీపం లోకి రాగా ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు చెప్పారు. క్షతగాత్రులను వైద్యం నిమిత్తం 108 అంబులెన్స్ వాహనంలో ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు.

### కిరాణా వ్యాపారి దుకాణంలో చోరీ

**నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

చెన్నారం గ్రామంలోని పాండవ చెలక కాలనీకి చెందిన నోముల రాధాకృష్ణమూర్తి అనే కిరాణా వ్యాపారి దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు తెల్సింది. సదరు కిరాణా వ్యాపారి నోముల రాధాకృష్ణమూర్తి తన భార్యతో కల్సి వేరే గ్రామంలో ఉన్న కొడుకు ఇంటికి వెళ్ళి శుక్రవారం ఇంటికి రాగా ఇంటికి వేరే తాళ్ళం వేసి ఉండటంతో ఆతాళ్ళం పగుల గొట్టి లోపలికి వెళ్ళి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. ఇంట్లోని రూ.10వేలు నగదు, బంగారు చెవుల దిద్దులు చోరి చేయబడ్డాయని భాదితుడు కృష్ణమూర్తి గుర్తించి నేలకొండపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు.

### గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



గుర్తు తెలియని వాహనం ఢీ కొని ద్విచక్రవాహన దారుడు మృతిచెందిన సంఘటన శు క్రవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గండుగులపల్లి గ్రామానికి చెందిన కొత్తగుళ్ళ రామారావు(37) ద్వి చక్రవాహనంపై మల్కారంలో తన బంధువును దింపేందుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో మల్కారం సమీపంలో ఓ ట్రాలీ ఆటో అదుపుతప్పి ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో రామారావు తలకు తీవ్రగాయమైంది. వెంటనే అతన్ని సత్తుపల్లి వైద్యశాలకు తీసుకువెళ్ళగా ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించగా ఆయన మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### వయోజన విద్య మాజీ సూపర్‌వైజర్ గుండెపోటుతో మృతి

**- అన్నారుగూడెంలో విషాదచాయలు**

**తల్లాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త**



వయోజన విద్యాశాఖలో సుదీర్ఘ కాలం పాటు సూపర్‌వైజర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన మల్లీడు చలమయ్య (70) గుండెపోటుతో అన్నారుగూడెంలో మృతిచెందారు. మల్లీడు చలమయ్య వయోజన విద్యలో ఉద్యోగం చేసినప్పుడు ముక్కుసూటిగా వ్యవహరించే వారనే పేరుంది. మండల పరిధిలోని డాన్‌బాస్కో వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన కాలు పోగొట్టుకున్నారు. చలమయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండగా విషయం తెలిసిన వెంటనే వివిధ పార్టీల నాయకులు చలమయ్య పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. చలమయ్య మృతితో అన్నారుగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.




## చిరువ్యాపారులకు చేయూత ఇవ్వడం అభినందనీయం

**-భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



జీవనోపాధి కోసం రోడ్డుపై కూరగాయలు, పండ్లు, టీలు, కాఫీలు టిఫిన్లు అమ్ముకుని జీవనం సాగించే లబ్ధిదారులకు రూ.60వేల విలువ గల తోపుడు బండ్లను చార్టబుల్ దీపాలను అందించి రోటరీ చేయూత ఇవ్వడం అభినందనీయమని అభినందిస్తూ ఈ ప్రాంతంలో రోటరీ క్లబ్బులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ అధ్యక్షుడు డా.రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల తాజా మాజీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి చెరుకుమిల్లి శ్రీనివాసరావు, ప్రోగ్రాం చైర్మన్ ధనికొండ రాఘవయ్య, కార్యదర్శి రోటేరియన్ గంజి సంపత్‌లతో పాటు ముఖ్య అతిధి ఏఎస్పీ చేతులమీదుగా రోటరీ క్లబ్ రిఫ్ రివర్‌సైడ్ నందు నూతన సభ్యులుగా చేరిన బొలిశెట్టి రంగారావు, రిటైర్డ్ ఈఈ ప్రభాకర్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## పూరిళ్ళు కాలిపోయిన కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం యర్రబోరు గ్రామంలో పర్శిక కిరణ్ ఇళ్ళు ప్రమాదవశాత్తు దగ్ధమై ఇబ్బందులు పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిత్యావసర సరుకులు, ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు బొంబోతుల రాజీవ్, బోగాల శ్రీనివాసరెడ్డి, భీమవరపు వెంకట్‌రెడ్డి, మామడి పుల్లారావు, భూక్య రంగా, ఆకుల వెంకట్, రసమళ్ళ రాము, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

**-నిందితుడిపై కేసు నమోదు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

దుమ్ముగూడెం పోలీసులు శుక్రవారం ములకపాడు సెంటర్‌లో వాహన తనిఖీలు చేపట్టగా తెలంగాణ రాష్ట్రంలో నిషేధించబడిన గుట్కా ప్యాకెట్‌లను వాహనంలో తరలిస్తుండగా పోలీసులుస్వాధీన పరుచుకున్నారు. దుమ్ముగూడెంపోలీసులు తెలిపిన వివరాలు ఈ విషయంగా ఉన్నాయి. ములకపాడు సెంటర్‌లో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా మారుతీ సుజీకీ, సుపర్ క్యారీ ట్రాలీని ఆపి తనిఖీలు నిర్వహించారు. అందులో 560 అంబర్‌ప్యాకెట్లు, వీ-1 టొబాకో బ్యాకెట్లు రూ.15340 జేకే టొబాకో ప్యాకెట్లు 3920లను స్వీదిన పరుచుకుని, అట్టి వాహనాన్ని పోలీసుస్టేషన్‌కు తరలించామని, పట్టుకుని గుట్కా ప్యాకెట్ల విలువ సుమారు 22000లుగా ఉందని, ప్వాలంచకు చెందిన వాహన యజమాని ముక్కా సుశాంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దుమ్ముగూడెం ఎస్సై తెలిపారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలి

**-మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారం అందించాలి**

**-గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధనలతో పాటు వారి ఆరోగ్యం పట్ల సంబంధిత హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని డార్మెటరీ బ్లాక్, కిచెన్ షెడ్డు కూరగాయలు, పాఠశాల లోపల బయట తరగతి గదులు టాయిలెట్లు, బాత్రూంలు, నిర్వహణ, పాఠశాల ఆవరణ సరిగ్గా ఉన్నది లేనిది పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని ఆయన పరిశీలించి, మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ .. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వాతావరణం మార్పు వలన సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున పిల్లల యొక్క ఆరోగ్యంలో మార్పులు సంభవిస్తాయని గమనిస్తూ ఉండాలని, ఎవరైనా పిల్లలు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. పాఠశాలల్లో ముఖ్యంగా విద్యార్థినిలకు ఇబ్బందులు కలుగకుండా టాయిలెట్, మంచినీరు, బాత్రూమ్స్, కరెంటు, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, తప్పనిసరిగా ఉండాలని అన్నారు. పిల్లలు రాత్రిపూట బయటకు రాకుండా చూడాలని, విషపూరితమైన క్రిమి, కీటకాలు, పాములు, తేళ్ళు సంచరిస్తూ ఉంటాయని సంబంధిత సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయన సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, రాత్రిపూట చదివించడానికి ప్రత్యేకంగా ఉపాధ్యాయులు స్థానికంగా ఉండాలని, విద్యార్థినిలకు వారికి సంబంధించిన సబ్జెక్టులో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని అన్నారు. ఐదవ తరగతి, 8వ తరగతి, పదవ తరగతి విద్యార్థినిలకు గణితం సబ్జెక్టు బోధిస్తున్న అంశాలను ఆయన పరిశీలించి తప్పకుండా విద్యార్థినిలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా గణితం బోధించాలని అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధన తీరును పరిశీలించి సబ్జెక్టు టీచర్లుబోధిస్తున్న పాఠాలు అర్థమవుతున్నది లేనిది విద్యార్థినిలకు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేసే హెచ్ఎంలు, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లుపనిచేసే సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని, స్థానికత పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పదవతరగతి పిల్లల చేత కంప్యూటర్లకు సంబంధించి అంశాలను పరిశీలించి, ఐదవ తరగతి పిల్లల చేత గణితంలోని అంశాలను విద్యార్థినిల చేత చెప్పించి ప్రతి పిల్లలకు తప్పనిసరిగా గణితం సబ్జెక్టులో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు, ఎక్కాలు బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేశారు. తప్పనిసరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో మంచినీరు, టాయిలెట్స్, బాత్రూంలు, గోడలు బ్లీచింగ్ కోరిన్‌తో శుభ్రం చేయించాలని హెచ్ఎంకు ఆదేశించారు. పాఠశాల ఆవరణ చుట్టూ ప్రతి రోజు శుభ్రం చేయాలని అందుకు హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సుభద్ర,ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం సబ్‌కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారిని నియమించాలి

*భద్రాచలంర్మెం, ప్రభాతవార్త :*



భద్రాచలంకు సబ్‌కలెక్టర్‌గా ఐఏఎస్ ఉన్నతాధికారిని నియమించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్య నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఐటిడిఏ ఆవరణలో జరిగిన ఆ సంఘ నాయకుల సమావేశం పాయం సన్యాసి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ... భద్రాచలం ఏజెన్సీ కేంద్ర బిందువుగా భద్రాచలం కలెక్టర్ ఆఫీసు నుంచి గత ప్రభుత్వాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వచ్చాయి. అలాగే భూమి సమస్యలు కూడా పరిష్కారం అయ్యాయి. గతంలో ఈ ఆఫీసు నుంచి ఎంతోమంది ఐఏఎస్ ఆఫీసర్లు, ఆదివాసీలకు సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం భద్రాచలం కేంద్రంలో షెడ్యూల్ చట్టాలు ఏ మాత్రం పటిష్ట అమలుకు నోచుకోవడం లేదని, విచ్చలవిడిగా బహుళ అంతస్తు భవనాలు పుట్టగొడుగుల్లావెలుస్తున్నాయని, వీటిపై సబ్ కలెక్టర్ ఆఫీసు నుంచి భద్రాచలం తహసీల్దార్ కార్యాలయం నుంచి అక్రమ భవనాలపై దృష్టి సారించడ లేదేని ఆరోపించారు. సంవత్సరం కాలం నుంచి ఆర్‌డీవోకార్యాలయంలో ఎల్‌టీఆర్ కేసులు నడవడం లేదని అన్నారు. భద్రాచలం సబ్‌కలెక్టర్‌గా ఐఏఎస్ ఆఫీసర్‌ను నియమించాలని కొన్ని ప్రధాన డిమాండ్లతో కూడిన సమస్యలపై సెప్టెంబర్ 30న ఐటిడిఏ భద్రాచలం ధర్నా చౌక్‌లో రిలే దీక్షలు కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సున్నం సుబ్బయ్య, కాకా జోగారావు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాన్ని ఆదుకున్న బాధితుడి మిత్రులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



దుమ్ముగూడెం మండల పరిధిలోని మంగువాయిబాడువా గ్రామంలో గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పొడియం సురేష్ అనే వ్యక్తికి చెందిన పూరిళ్ళు పూర్తిగా దగ్ధమై ఆ కుటుంబం సర్వం కోల్పోయింది. ఆపదలో ఉన్న మిత్రుడికి చేయూత అందించాలనే ఉద్దేశ్యంతో సురేష్‌తో కలిసి 10వ తరగతి చదువుకున్న అతని స్నేహితులు శుక్రవారం ఆ కుటుంబానికి చేయూత అందించారు. రూ.13,300లు ఆర్థిక సహాయాన్ని సురేష్‌కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు మాట్లాడుతూ .. సర్వం కోల్పోయిన తన స్నేహితుడికి మానసిక ధైర్యం కల్పించేందుకు తమ వంతు సహాయాన్ని అందించామని సర్వం కోల్పోయిన ఆ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పొడియం సురేష్, తోట రమేష్, సోందె మల్లుదొర, కోరం మురళి, తునికి నాగరాజు, పాయం కామేష్, సోయం వీరభద్రం, సోయం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మసాగర్ భూ నిర్వాసితులతో గ్రామసభ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సీతమ్మసాగర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతాంగంతో శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు హాజరయ్యారు. ఈ గ్రామసభలో పర్ణశాల గ్రామంలోని 18.193/4 కుంటలకు అవార్డు ఎంక్వైరిని నిర్వహించారు. గ్రామానికి చెందిన 41.36 3/4 కుంటలకు పీడీ అభ్యంతరాలను తీసుకునేందుకు గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసీల్దార్ అశోక్‌కుమార్, ఆర్ఐలు కల్లూరి వెంకటేశ్వర్‌రావు, లక్ష్మయ్య, పలువురు రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హయాంలోనూ రాజకీయజోక్యం యదాతథం

**- సింగరేణి సొమ్మును దోచుకోవడంలో ఎలాంటి మార్పు లేదు**

**- గుర్తింపు సంఘం ధృవపత్రం జారీకి మోకాళ్లడ్డుతున్నది ఎవరు**

**- నాలుగేళ్ల కాలపరిమితితో గుర్తింపు పత్రం జారీ చేయాలి**

**- విలేఖరుల సమావేశంలో వాసిరెడ్డి సీతారామయ్య**

*కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి తీసిపోని విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సంస్థపై ఆదిపత్యం చెలాయిస్తూ రాజకీయ జోక్యానికి పాల్పడుతోందని, ఈ విధానం సింగరేణి సంస్థ మనుగడకు ప్రమాదకరంగా మారిందని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర కమిటీ అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు




వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్‌లు ఆరోపించారు. యూనియన్ కేంద్ర కార్యాలయం శేషగిరిభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర పాలకులు సింగరేని సంస్థను దోచుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, సొమ్మొకరిది సోకొకరిది అన్న చందంగా పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు, కార్మిక వాడల అభివృద్ధికి, కార్మిక కుటుంబాల సంక్షేమానికి వినియోగించాల్సిన సీఎస్ఆర్ నిధులను దారి మళ్లించుకుంటూ సంస్థకు, కార్మికులకు ద్రోహం చేస్తున్నారన్నారు. ఎన్నికలు జరిగి ఎనిమిది నెలలు కావస్తున్నా గుర్తింపు ధృవపత్రం జారీకి మోకాళ్లడ్డుతున్నది ఎవరని ప్రశ్నించారు. నాలుగేళ్ల కాలపరిమితితో గుర్తింపు పత్రం అందించాలని డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ సంఘానికి ఆరేళ్లు గుర్తింపు హోదాను కొనసాగిస్తే నోరుమెదపని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు ఏఐటీయూసీకి రెండేళ్ల కాలపరిమితి ఇస్తామంటే సంబరపడటం సరైంది కాదని, ఏఐటీయూసీని వదిలించుకోవడానికి జరుగుతున్న కుట్రను న్యాయపరంగా తిప్పికొడతామని అన్నారు. మెడికల్ బోర్డు వ్యవస్థ అవినీతికి అడ్డాగా మారిందని, రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షల వసూలు చేస్తూ అనర్హులను అన్‌ఫిట్ చేస్తున్నారని ఆరోపించారు. పక్షవాతానికి గురై మూడు స్టెంట్లు వేయించుకున్న ఓ కారఇ్మకుడిని డబ్బులు ఇవ్వలేదనే నెపంతో ఫిట్ చేసి డబ్బులు చెల్లించిన వారిని అన్ఫిట్ చేయడం ఏంటని అన్నారరు. పదవీ విరమణ పొందిన వారిని కూడా మెడికల్ బోర్డు చేసిన సంఘటనలు కూడా లేకపోలేదని అన్నారు. ఈ అవినీతి అక్రమాలపై సీబీ సీఐడీ విచారణ జరిపించాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయక తప్పదన్నారు. ఈ సమావేశంలో మిర్యాల రంగయ్య, కే.సారయ్య, వీరభద్రయ్య, వైవీ రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్, రాంగోపాల్, గట్టయ్య, రమణమూర్తి, కిష్టఫర్, రాములు, రాము పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

*జూలూరుపాడు, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

శ్రావణమాసం నాలుగో శుక్రవారం పురస్కరించుకొని మండలంలోని వివిద గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ పూజలు, వ్రతాలను భక్తిశ్రద్దలతో ఆచరించారు. కాకర్ల గుట్టపై ఉన్న శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు ఆరుట్ల లక్ష్మణాచార్యులు, ఆరుట్ల ఫనిరాజాచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెరుకుమల్లి కృష్ణయ్య, ఢిల్లీ వెంకటేశ్వర్లు, అల్లాడి నరసింమారావు, మిర్యాల రమేష్‌లు పాల్గొన్నారు.



## రేపు పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

*కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహంగా పాటించి నిరసన కార్యక్రమం చేపట్టాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపునిచ్చింది. సీపీఎస్, యూపీఎస్ పెన్షన్ విధానం రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం, ఓపీఎస్ కావాలని అనే నినాదంతో టీజీఈ జేఏసీలోని భాగస్వామ్య పక్షాల ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారుల, కార్మికుల, పెన్షనర్స్ సంఘాల నాయకులు సభ్యులందరూ పాల్గొనాలని, 1వ తేదీ ఉదయం 9 గంటలకు పాతడిపో వద్దకు చేరుకోవాలని, అక్కడ నుంచి ర్యాలీ ప్రారంభమై బస్టాండ్ సర్కిల్, చిల్డ్రన్ పార్కు వరకు తదనంతరం మీటింగ్ ఉంటుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ అమరనేని రామారావు పిలుపునిచ్చారు.

## ఎంపీకి సమస్యలను విన్నవించిన రజాక్

*రుద్రంపూర్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి కొత్తగూడెం పర్యటనలో భాగంగా వచ్చిన సందర్భంగా సింగరేణి ప్రాంతమైన కొత్తగూడెం ఏరియాలో ఒక ఓపెన్ కాస్టు ప్రాజెక్టు, ఒక అండర్ గ్రౌండ్ మైన్ మూతపడ్డవని, కొతనత బొగ్గు బావులు లేక ఇక్కడ పనిచేసే ఉద్యోగుల



జీవితాలు ప్రశ్నార్థకంగా మారనున్నాయి. కొత్త బొగ్గు బావులు ఏర్పాటు చేసినచో ఇక్కడ పనిచేసే ఉద్యోగులకు ఇక్కడే ఉండే అవకాశం ఉంటుంది. అలాగే వారి మీద ఆధారపడిన ఎన్నో కుటుంబాలకు వెసలుబాటు ఉంటుందని, సింగరేణి సంస్థను నమ్ముకొని ఎన్నో కుటుంబాలు ఇక్కడ జీవిసున్నాయి. ఈ సమస్యలపై స్పందించి వెంటనే న్యాయం జరిగేలా చూడాలని, కొవ్వూరు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని, రైల్వే లైన్ ద్వారా రాష్ట్రంలో సత్సంబంధాలు ఏర్పడి ప్రజల రాకపోకలతో వ్యాపార లావాదేవీలు పెరిగి రాష్ట్రానికి ఆదాయంతో పాటు సొంతంగా వ్యాపారం చేసుకునే వారికి సదవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, దేవీ ప్రసన్న, నాగ సీతారాములు, చీకటి కార్తీక్, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, గోపు కుమారస్వామి, నటరాజ్, ఎస్‌కే గౌస్, సకినాల సమ్మయ్య, జల్లి కిరణ్, ఎం.కొమరయ్య, మోహన్, బన్న, చందులాల్, కాంపల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలి

*జూలూరుపాడు, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని సమగ్రంగా అమలు చేయాలని ఏఐపీకేఎస్ జిల్లా సహా కార్యదర్శి బానోత్ ధర్మ, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకుడు ఏదులాపురం గోపాలరావులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ సమగ్రంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పాపకొల్లు రైతు వేదిక వదనద రైతు రుణాలను ఎటువంటి షరతులు లేకుండా బేషరతుగా మాఫీ చేసి వ్యవసాయానికి కొతనత రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ధర్నా చేసి మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాయల సిద్ధు, తోటకూరి నరేష్, నాగేశ్వరరావు, బానోత్ జగదీష్, భూక్యా చందబ్రాబు, రాము, రమేష్, నరసింహారావు, నరేందర్, ధర్మ, శివ, శ్రీను పాల్గొన్నారు.







## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పీహెచ్‌సీ వైద్యులు వెంకటేశ్వర్లు**

*జూలూరుపాడు, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద హరిజనవాడలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇంటి చుట్టూ పరిసరాల్లో మురికినీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పాడైపోయిన నీటితొట్లలో వర్షపు నీరు నిల్వ లేకుండా



చూసుకోవాలని అన్నారు. వర్షం నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## అభిప్రాయ సేకరణలో భాగస్వాములు కావాలి

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం వక్ఫ్ సవరణ చట్టం 2024 జాయింట్ పార్లమెంట్ నిర్వహిస్తున్న అభిప్రాయ సేకరణలో భాగస్వాములు కావాలని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు, ఉర్దూఘర్ అధ్యక్షుడు నయీంఖురేషి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



లోక్‌సభలో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు 2024 బిల్లు వివరాలను లోక్‌సభ వెబ్‌సైట్‌లో ఇంగ్లీష్, హిందీ, భాషలో పొందుపర్చి ఉందని, దీనిని శూనంగా పరిశీలించిన అనంతరం తమ అభిప్రాయాలను ఇంగ్లీష్, హిందీ భాషలో రాత పూర్వకంగా రెండు సెట్లను జాయింట్ సెక్రటరీ రూమ్ నంబర్ 440 పార్లమెంట్ హౌస్ అనేష్ న్యూ ఢిల్లీకి సెప్టెంబర్ 12 లోపు పంపాలని తెలిపారు. ఈ అభిప్రాయ సేకరణలో ముస్లీం, ముస్లీం సంఘాలు, ఎన్‌జీవో, మేధావులు, మసీదు కమిటీ వారు తమ అమూల్యమైన అభిప్రాయాలను తప్పకుండా తెలియపర్చాలన్నారు.

## ఘనంగా కోనేరు నాగేశ్వరరావు జయంతి వేడుకలు

**- అన్నదానం చేసిన కోనేరు చిన్ని**

*కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

మాజీ మంత్రి దివంగత కోనేరు నాగేశ్వరరావు 88వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ వద్ద అన్నదాన కార్యక్రమంలో ఆయన కుమారులు లయన్ కోనేరు పూర్ణచందర్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని)లు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రావి రాంబాబు, కౌన్సిలర్లు, మసూద్, గుగులోత్ కృష్ణ, రవిగౌడ్, ప్రభాకర్, జోగు ప్రదీప్, అల్లి వినయ్‌లు పాల్గొన్నారు.






# కూలీ భరోసా నెలకు రూ.10 వేలు ఇవ్వాలి

– సాగులో ఉన్న పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలి

– సెప్టెంబర్ 5న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

– బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు

**పాల్వంచ, ఆగస్టు 30 - ప్రభాతవార్త:** సెప్టెంబర్ 5వ తేదీన కలెక్టరేట్ ముట్టడిని జయపద్రం చేయాలని బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మికులకు కూలీ భరోసా పథకం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని, ఆ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమిద్దామన్నారు. 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజుకు వేతనం రూ.700 చెల్లించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఇంటి స్థలాలు లేని వ్యవసాయ కార్మికులు ఇంటి స్థళాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని, పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలని,



పేదలందరికీ కూలీబందు ప్రవేశపెట్టి నెలకు రూ.10 వేలు ఇవ్వాలని అన్నారు. అదే విధంగా రైతులకు ఇస్తున్న విధంగా రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా భిక్కులాల్, వేములపల్లి శ్రీనివాసరావు, నూరా గురుమూర్తి, మాంకాళి తిరుపతిరావు, రేగు కృష్ణమూర్తి, చందు, ఆదినారాయణ, ఆడమయ్య, అమృతరావు, వజ్జా సత్యం, అల్లి వెంకటేశ్వర్లు, పత్తి వెంకటేశ్వర్లు, గుగులోత్ లచ్చిరాం, బాలు, బిక్షం, లాల్‌పాషాలు పాల్గొన్నారు.

## కబ్జాదారుడి చెరనుంచి నా ఇంటిని కాపాడండి

– విలేఖరుల సమావేశంలో గిరిజనుడు గుగులోత్ హరి వేడుకోలు



**పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:** కబ్జా దారుడి చెరనుంచి నా ఇంటిని కాపాడాలని బాధితుడు గుగులోత్ హరి కోరుతున్నాడు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... పాల్వంచలో వెంగళరావు కాలనీలో నివాసం ఉంటున్న తాను తన తండ్రి సోమునాయక్ అదే కాలనీకి చెందిన బదావత్ స్వామి వద్ద నివాస స్థలాన్ని 1988లో కొనుగోలు చేశారు. ఆ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు తన భార్య భారతి పేరున మంజూరై ఇల్లు నిర్మించుకొని ఆ ఇంట్లో చాలా కాలం నివాసం ఉన్నామని, ఆ క్రమంలో తన ఆరోగ్యం క్షీణించి వైద్యం కోసం పలు ఆస్పత్రులకు తిరగడం జరిగింది. ఈ నేపద్యంలో తమ ఇంటిని తమ బందువులు ఉన్న పాండురంగాపురం వెళ్లామని, ఆ సమయంలో ఇంటికి ఇశాలి వారికి కిరాయికి ఇచ్చామని, ఈ క్రమంలో అదే కాలనీకి చెందిన నా నివాస హద్దు గృహస్తుడు సత్యనారాయణ, ఖాసీంలు నన్ను ఏమార్చించే పనితో నన్ను కలిసి నీకు మంచి డాక్టర్ దగ్గర చూపించి వైద్యం చేపిస్తాను, డాక్టర్ దగ్గరకు వెళ్లాలంటే ఈ తెల్లకాగితంపై సంతకం పెట్టమని ప్రలోభపెట్టారు. తెల్ల కాగితంపై సంతకం చేయించుకున్నారు. తర్వాత కొంత కాలానికి నా ఇంటి వద్దకు వెళ్లి ఉండగా నా ఇంటికి తాళం వేసి ఉంది. నా ఇల్లు వారి ఆధీనంలో ఉందని తెలిసి నిలదీశాను. నీ దిక్కున్న చోట చెప్పుకోమని వారు నన్ను బెదిరించారు. నాకు న్యాయం చేయాలని, నా ఇల్లు నాకు ఇప్పించాలని వేడుకుంటున్నాడు. ఈ సమావేశంలో గుగులోత్ హరి, సురేష్, సందు ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## చదువు మనిషికి మూడో నేత్రం : కొత్వాల

– ఓపెన్ టెన్తు, ఇంటర్ అడ్మీషన్స్ ప్రవేశాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:** చదువు మనిషికి మూడో నేత్రం అని, చదువు లేకుంటే జీవితం అంధకారం అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఓపెన్ టెన్తు, ఇంటర్ అడ్మీషన్స్ ప్రారంభం సందర్భంగా ప్రవేశాల పోస్టర్‌ను కొత్వాల ఆవిష్కరించారు. శుక్రవారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే 2024-25 విద్యా సంవత్సరపు ప్రదేశాల పోస్టర్‌ను స్థానిక మార్కెట్ ఏరియాలోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... చదువుపై ఆసకినత ఉందని, వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపేసిన వారికి, గృహిణులు, పలు రకాల




వృత్తి, వ్యాపారాల్లో ఉన్న వారు ప్రమోషన్లు పొందగోరు ఉద్యోగులకు ఓ పెన్ స్కూల్ విద్యా విధానం సువర్ణ అవకాశమన్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం కొత్వాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ కో ఆరినడనేటర్ భాస్కర్‌రావు, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ గంగుల శ్రీనివాసరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్యలు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని ఇష్టంగా చదవాలి: ఎంపీడీవో



**పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించడానికి ఇష్టంగా చదవాలని ఎంపీడీవో విజయ భాస్కర్‌రెడ్డి సూచించారు. పాల్వంచ మండలంలోని పాండు రంగాపురం, సత్య నారాయణ పురం, కోడిపుంజుల వాగు పంచాయతీల్లో అంగన్‌వాడీ సెంటర్లు, స్కూల్స్, నర్సరీలు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాండురంగాపురం హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మద్యాహ్నం భోజనం పరిశీలించి మెనూ ప్రకారం కూరలు చేయాలని, పప్పు వండేటప్పుడు మునగాకు, కరివేపాకు తప్పకుండా ఉపయోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ ఊర్మిళ, ఏపీవో పోరండ్ల రంగా, టీఏ సైదులు, పంచాయతీ కార్యదర్శులు పాషా, బాబా, ప్రభాకర్, కాళీ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

– దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:** మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మగుడిలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం వైభవంగా నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు దేవాలయం లోని అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అదే విధంగా శ్రావణమాసం సందర్భంగా దేవాలయ ఆవరణలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో మహిళా భక్తులు రూ.216 చెల్లించి పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆలయంలో రుద్రంహోమం

**పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:** మాస శివరాత్రి సందర్భంగా వచ్చేనెల 1వ తేదీ ఆదివారం నాడు రుద్రంహోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు ఆలయ ఆవరణలోని యాగశాలలో అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించబడును, కలియుగంలో మానవులకు సంప్రాప్తించే కష్ట, నష్టముల నుంచి విముక్తి కలిగించే మహిమాన్వితమైన హోమం రుద్రహోమం అని, పురాణాల ద్వారా తెలుస్తుందని అన్నారు. ఈ రుద్రహోమంలో పాల్గొనే వారికి రుద్రుడు (శివుడు), కష్టములు, దారిద్ర్యంను దూరం చేస్తారని అర్చకులు తెలిపారు. పాల్గొనే వారు రూ.1516 చెల్లించాలని, మరింత సమాచారం కోసం 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ఎటువంటి షరతులు లేకుండా పేద రైతులందరికీ రుణమాఫీ చేయాలి

*పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*




ఎటువంటి షరతులు లేకుండా పేద రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిమ్మల రాంబాబు మాట్లాడుతూ... రేవంత్‌రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రకరకాల వంకలతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని, పట్టాబుక్ లేదని, రేషన్ కార్డు లేదని, అడంగల్ పహణీ చెల్లదని, 2018 కంటే ముందు తీసుకున్నారని, రైతుల రుణమాఫీ చేయకుండా కొర్రీలు పెడుతున్నారని, మరోపక్క ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రకటనలు చేస్తూ రైతులెవ్వరు ఇబ్బంది పడే పనిలేదని, మొత్తం రుణమాఫీ చేస్తామని చెప్తున్నా కానీ బ్యాంకులో రుణమాఫీ చేయకపోవడం ఏంటని అన్నారు. వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేలునపల రమేష్, వగ్గెల పద్మ, భాస్కర్, రవి, సూర్యనారాయణ, జి.వెంకటేశ్వర్లు, కే.స్వప్న, జ్యోతి, దినకర్‌లు పాల్గొన్నారు.

## వచ్చేనెల 2న దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం

**పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:** మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో సెప్టెంబర్ 2వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుంచి అమ్మవారికి చెందిన కొత్త కాంప్లెక్స్‌లోని షాపులను 3 సంవత్సరాల కాల పరిమితికి, పాత కాంప్లెక్స్‌లోని షాపు, పూలు, పూలదండలు అమ్ము కునేందుకు, 11 నెలల కాలపరిమితి లీజులు, లైసెన్సు హక్కులు పొందేందుకు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. 23.8.2024 నుంచి 2వ తేదీ వరకు ఉదయం 10 గంటలకు వరకు రూ.200 చెల్లించి దేవస్థాన కార్యాలయంలో షెడ్యూల్ పొందాలని, 2వ తేదీన ఉదయం 10.30 గంటలకు షెడ్యూల్‌లో చూపబడిన విధంగా డీడీ జతపర్చి టెండర్ వేసి బహిరంగ వేలంలో పాల్గొనాలని చెప్పారు.

## దసరా ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు ధరఖాస్తుల ఆహ్వానం

**పాల్వంచ టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:** మండలంలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు (దసరా)లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రద ర్శించేందుకు గాను ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈవో రజినికుమారి తెలిపారు. కళాకారులు తమ ధరఖాస్తులను వచ్చేనెల 2వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల్లోపు అందజేయాలని, పూర్తి వివరాలకు 6303408458 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

# గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

-నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

మండపాల నిర్వాహకులతో మధిర సిఐ డి.మధు

మధిర,ఆగస్టు30(ప్రభాతవార్త)

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏర్పాటుచేసే విగ్రహాలకు సంబంధించి నిబంధనల మేరకు అనుమతులను తీసుకుని శాంతియుతమైన పరిస్థితుల్లో నవరాత్రులను నిర్వహించాలని మధిర సిఐ డి.మధు నిర్వాహకులను కోరారు. శుక్రవారం మధిర పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎస్.సంధ్యతో కలిసి మండపాల నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. మండపాలకు సంబంధించి నిర్వాహక కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద మైకులు ఏర్పాటుకు ఎసిపి వద్దనుండి అనుమతి తీసుకోవాలని, అలాగే మండపాలను ప్రజాప్రదేశాలలో ఏర్పాటుకు



పంచాయితీ, మున్సి పాలిటీ అనుమతి తీసుకోవాలని, అలాగే ప్రయివేటు స్థలాల్లో సంబంధిత యజమాని అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రజలకు,ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, అలాగే రాత్రి10గం.ల తరువాత ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించరాదన్నారు. సిసి కెమెరాను ఏర్పాటుచేసుకోవాలని, మండపాల వద్ద విద్యుత్ సౌకర్యం కోసం విద్యుత్‌శాఖ ద్వారా అనుమతి తీసుకుని, ఎటువంటి విద్యుత్ షాట్‌సర్క్యూట్‌లు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని అన్నారు. ఊరేగింపును నిర్వహించే తేదీలను ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఆరోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కమిటి బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచనలు చేసారు. వినాయకచవితి నవరాత్రులను ప్రశాంత వాతావ రణంలో జరుపుకునేందుకు అందరు సహకరించాలని ఆయన కోరారు.




## నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

మధిర,ఆగస్టు30(ప్రభాతవార్త)



మధిర ఆర్టీసీ డిపో నందు శనివారం సాయంత్రం 3గంటల నుంచి 4గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ డి.శంకర్‌రావు తెలిపారు. డిపో పరిధిలో ఉన్న ఆర్టీసీ ప్రయాణీకులు సమస్యలను ఈ కార్యక్రమంలో తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఆర్టీసీ ప్రయాణీకులు 9959225961కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియపర్చాలని సూచించారు.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టుల వ్యవస్థను మెరుగుపర్చాలి

మధిరరూరల్, ఆగస్టు 30, (ప్రభాతవార్త):



రోజురోజుకు మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఏర్పాటుచేసిన ఫాస్ట్ ట్రాక్ కోర్టుల వ్యవస్థను మెరుగుపర్చాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఖమ్మంజిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో జిల్లా నాయకురాలు మందడపు రాణి అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2012లో జరిగిన నిర్భయ ఉదంతం అనంతరం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటుచేసినా ఇంకా మహిళలపై దాడులు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదన్నారు. ఉన్నవ్ అత్యాచార ఘటన కారణంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టుల వ్యవస్థ మీద నమ్మకం సన్నగిల్లే అవకాశం ఎక్కువగా కనబడుతుందన్నారు. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడిన ప్రజాప్రతినిధులపై విచారణ నత్తనడకన సాగటం దారుణమన్నారు. కోల్‌కత్తాలో జరిగిన ట్రైయినీ డాక్టర్ హత్యాచార ఘటన మరో నిర్భయ ఉదంతాన్ని చవిచూసిందన్నారు. ఈ హత్యాచార ఘటనను బీజేపీ రాజకీయాలకు వాడుకుంటుందని మండిపడ్డారు. ఘటన జరిగిన ఆరునెలల కాలంలో నిందితులకు శిక్ష పడేలా ఏర్పాటుచేసిన ఫాస్ట్ ట్రాక్ కోర్టులను పాలకులు కావాలనే బలహీనపరుస్తున్నారని, వాటిని మరింత మెరుగుపర్చాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతాదేవి, నాయకురాళ్ళు సుజాత, ఎం.శ్రీకృష్ణ, మచ్చా పద్మ, మందడపు సావిత్రి, భూలక్ష్మీ, మందడపు నాగమణి, కొంగర తులశమ్మ పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక ఆరోగ్యాని పెంపోందిస్తాయి

నేరడలో విద్యార్థులకు బహుమతులు అందజేత

చింతకాని, ఆగస్టు 30,, (ప్రభాతవార్త) :



క్రీడలు విద్యార్థులకు శారీరక ఆరోగ్యాన్ని పెంపోందిస్తాయని ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోలోని నేరడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ క్రీడల దినోత్సవ వేడుకలు భాగంగా ఫిజికల్ డైరెక్టర్ భాగ్య మేడం ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆటల పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులను అందజేశారు. ఈ బహుమతులను పాతర్లపాడు గ్రామ వాసులైన కేశరాజు హరీష్ రావు వితరణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక సేవ చేయాలి

బోనకల్ ,ఆగష్టు 30, (ప్రభాతవార్త) :



టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక స్పృహతో సమాజానికి సేవ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశరరావు అన్నారు. మండల పరిధిలోని ఆళ్ళపాడు ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు ఎం సి ఆర్ చంద్ర ప్రసాద్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీలత అధ్యక్షత జరిగింది ఈ సన్మానకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజం భాగస్వామ్యంతోనే ప్రభుత్వ విద్యారంగం విరిజిల్లుతుందని కావున ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఉపాధ్యాయ, ఉద్యోగులు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు ఉద్యోగ విరమణ పొందిన రోజే వారికి రావలసిన ప్రయోజనాలను ప్రభుత్వం ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వీ. రాంబాబు, జిల్లా నాయకులు సదా బాబు, పి గోపాల్ రావు జిల్లా కోటయ్య చిన్న రంగారావు కే సౌభాగ్యలక్ష్మి, పి ఆర్ టి యు నాయకులు కే రామ్మోహన్ ఎం రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, ఆళ్ళపాడు మాజీ సర్పంచ్ మర్రి తిరుపతి రావు, బరకయ్య, అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ నాగలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు వీరభద్ర స్వామి సిహెచ్ వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుపై సమీక్ష

-ఎంఇవోలతో సమావేశమైన

విశ్రాంత ఐఎఎస్ ఆకునూరిమురళి

మధిర, ఆగస్టు30(ప్రభాతవార్త)



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేయతలపెట్టిన ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చర్యల్లో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మధిర నియోజకవర్గంలో పరిస్థితులపై విశ్రాంత ఐఎఎస్ ఆకునూరిమురళి శుక్రవారం డిఇవో సోమశేఖరశర్మ, మధిర ఎంఇవో వై.ప్రభాకర్ ఇతర ఎంఇవోలతో సమీక్షను నిర్వహించారు. మధిర ఎమ్మెల్యే డిప్యూటీసీఎం మల్లుభట్టివిక్రమార్క ఆదేశాలతో మధిరకు వచ్చిన ఆయన క్యాంపుకార్యాలయంలో సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంకల్పించిన పథకంకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు గాను నిర్దేశించిన స్థలాలను పరిశీలించడంతో పాటు స్కూళ్ళ ఏర్పాటు అంశంపై విధివిధానాలు, సూచనలనలను అందించాలని కోరారు. ప్రభుత్వం పైలట్‌ప్రాజెక్టుగా పరిశీలనలోకి తీసుకున్న మధిర, కొండగల్ నియోజకవర్గాలతో ఈపాఠశాలలను ఏర్పాటుచేయడం ద్వారా వచ్చే సత్ఫలితాలపై ప్రభుత్వ ఆలోచనను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపచేయడం జరుగుతుందన్నారు. ఈపాఠశాలలను ఏర్పాటు విశాలదృక్పదంతో భవిష్యత్ విద్యార్థుల భవితవ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం చేపట్టనున్నదన్నారు. సూచనలను సలహాలను తీసుకుని తదనుగునంగా ప్రభుత్వానికి నివేదిక అందచేయనున్నట్లు ఆకునూరిమురళి వెల్లడించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ఎంఇవోలు,నోడల్ అధికారులు విద్యాశాఖకు చెందిన ముఖ్యఅధికారులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సర్వేని తనికీ చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర యస్. విజయ చంద్ర

బోనకల్ ఆగస్టు 30, (ప్రభాతవార్త) :

మండల పరిధిలో బోనకల్ గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి చే నిర్వహించబడింది. బోనకల్ గ్రామంలో నేడు నిర్వహించిన సర్వేలో మొత్తం 125 రైతు కుటుంబ సభ్యులకు గాను, 79 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది. షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాస్బుక్ నకలు వంటి వివాలతో మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలి అని ఏడిఏ పేర్కొన్నారు. షెడ్యూలఉ ప్రకారం రేపు 31. 08.2024 నాడు రామాపురం, గార్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ బృందాన్ని సంప్రదించగలరని ఏడిఏ తెలియజేసారు. వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, మరీదు త్రివేణి, తదితరులున్నారు.

## కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఏడీఏ

మధిరరూరల్, ఆగస్టు 30, (ప్రభాతవార్త):

మధిర మునిసిపాలిటీ పరిధిలో మడుపల్లిలో శుక్రవారం జరిగిన రూ.రెండులక్షల రుణమాఫీ రైతుల కుటుంబనిర్ధారణ కార్యక్రమాన్ని ఏడీఏ విజయచంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం రేషన్‌కార్డు లేని రైతులు ఆయా గ్రామాల్లో ధ్రువీకరణ పత్రంతోపాటు కుటుంబసభ్యుల ఆధార్‌కార్డు, లోన్ అకౌంట్ జిరాక్స్‌లు, పట్టాదారు పాస్‌పుస్తకం నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి లేదా ఏఈవోలకు అందించాలని సూచించారు. మొత్తం 312రైతు కుటుంబసభ్యులకుగానూ 250మంది రైతుల కుటుంబసభ్యులను నిర్ధారించటం జరిగిందని ఏడీఏ తెలిపారు. ఏవో డీఎన్‌కే.శ్రీనివాసరావు, ఏఈవోలు జిష్ణు, అమృత, ప్రవల్లిక, రైతులు పాల్గొన్నారు.



# గిరిజన పిల్లలకు ఐటీసీ చేయూత

**-గిరిజన గురుకుల కళాశాల బాలికలు పదిమంది ఐటీసీ ఆర్థిక సహకారానికి ఎంపిక**

**-ఐఐటీ, నీట్, స్పోర్ట్స్‌లో రాణించిన ఒక్కొక్కరికి రూ.25వేలు సహాయం**

**-ఐటిడిఏ పీవో చేతులమీదుగా ఆర్థిక సహకారం అందజేత**

**-బాలికలు ధైర్యంగా ఉంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం గిరిజన గురుకులంలో చదివి ఐఐటీ, నీట్, ఐజర్ సీట్స్ సాధించిన, క్రీడల్లో రాణిస్తున్న పూర్వ, ప్రస్తుత మొత్తం పదిమంది బాలికలు భద్రాచలం ఐటీసీ పీఎస్‌పీడీ ఆర్థిక సహకారానికి ఎంపికయ్యారు. ఒక్కొక్కరికి రూ. 25వేల చొప్పున చెక్కులను శుక్రవారం ఐటిడిఏ పీవో బీ.రాహుల్ చేతులమీదుగా బాలికలకు, వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో మాట్లాడుతూ .. ఐఐటీ, నీట్, స్పోర్ట్స్‌లో రాణించిన భద్రాచలం గిరిజన గురుకుల బాలికలను ఆయన అభినందించారు. వీరిని ప్రోత్సహిస్తూ ఐటీసీ సహకారం అందజేయడం ప్రశంసించదగ్గ విషయం అన్నారు. బాలికలు ధైర్యంగా ఉండి, లక్ష్యాన్ని పెట్టుకుని, గమ్యస్థానాన్ని చేరుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఐటీసీ పీఎస్‌పీడీ హెచ్ఆర్ మేనేజర్ డీ.చెంగల్‌రావు మాట్లాడుతూ .. తమ ఐటీసీ తరుపున చదువులో రాణిస్తున్న పిల్లలను ప్రోత్సహించేందుకు ఇటువంటి ఆర్థిక సహకారాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నగదును పిల్లలు సద్వినియోగం చేసుకుని తమ తమ చదువుల్లో రాణించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి కే.నాగార్జునరావు, భద్రాచలం గిరిజన గురుకుల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.రమాదేవి, ఐటీసీ భద్రాచలం మహిళా సమితి వైస్ ప్రెసిడెంట్ రేష్మ ప్రణవశర్మ, సెక్రటరి ఆల్క ప్రపుల్ల, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల హిస్టరీ లెక్చరర్ తోటమళ్ళ బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో తరహాలో తలసేమియాపై అవగాహన అవసరం

**చిన్నారులకు పోలీస్, వైద్యులు అండగా ఉంటారు**

**సంకల్ప స్వచ్ఛంద సంస్థ సేవలు వెలకట్టలేనివి**

**ఘనంగా సంకల్ప స్వచ్ఛంద సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలు**

**పాల్గొన్న అడిషనల్ డిసిపి సిటిసి ఖమ్మం ఇ.విజయబాబు, డిసిహెచ్ రాజశేఖర్‌గౌడ్**



కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

దేశంలో పోలియో నిర్మూలన కోసం అవగాహన కల్పించిన విధంగా తలసేమియా వ్యాదిపై అవగాహన అవసరమని, దీని కోసం సమాజమంతా ఏకమవ్వాలని, అడిషనల్ డిసిపి సిటిసి ఇ.విజయబాబు, డిసిహెచ్ రాజశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలను ఖమ్మంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు పి.అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డిసిపి విజయబాబు మాట్లాడుతూ ఒకప్పుడు పోలియో వ్యాది ఉధృతంగా ఉండేదని, ఇప్పుడు ఒక్క కేసు వచ్చినా తెలిసిపోతుందన్నారు. పోలియో వ్యాది ఎలా నిర్మూలమైందో అందరూ చేయి చేయి కలిపి పోరాడితే తలసేమియా వ్యాదిని కూడా అరికట్టవచ్చునన్నారు. తన వద్దకు ఎవరైనా పెళ్లికార్డు తీసుకొస్తే ముందు తలసేమియాకు సంబంధించిన టెస్ట్‌లు చేయించుకోమని సలహా ఇస్తానని తెలిపారు. తలసేమియా చిన్నారులకు సంకల్ప సంస్థ అందిస్తున్న సేవలను గత కొన్నేళ్లుగా దగ్గరగా చూస్తున్నానన్నారు. వ్యాది నిర్మూలనకు చిన్నారులను రక్షించుకునేందుకు సంస్థ సభ్యులు పడుతున్న కష్టం ఎనలేనిదని కొనియాడారు. ఈ సంస్థ నిర్వహణకు వైద్యుల సహకారం ఎంతో అవసరమని వైద్యులు అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని దిగ్విజయంగా 14 ఏళ్లు స్వచ్ఛంద సంస్థను నిర్వహించారని కొనియాడారు. చిన్నారులకు అవసరమైన రక్తదాన శిభిరాలను పోలీస్‌శాఖ ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. చిన్నారులకు రక్తదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను ఒక పోలీస్ అధికారిగా కంటే తాను ఒక సంకల్ప స్వచ్ఛంద సంస్థ సేవకుడిగా పాల్గొనేందుకు వచ్చానని పేర్కొన్నారు. డిసిహెచ్ రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ పోలీసులతో పాటు వైద్యులు కూడా తలసేమియా చిన్నారులకు అండగా ఉంటామన్నారు. రక్త కొరత ఏర్పడినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కూడా చిన్నారులకు రక్తం ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. తీరికలేని సమాజంలో తలసేమియా చిన్నారులకోసం సంకల్ప చేస్తున్న సేవలు అద్భుతమైనవన్నారు. తలసేమియా చిన్నారులకు సేవలు అందించేందుకు తాము భాగస్వాములం అవుతామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేయించారు. అనంతరం తలసేమియా చిన్నారులను తమ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి ఎన్.నర్సయ్య, వైద్యులు డాక్టర్ నారాయణమూర్తి, రాంప్రసాద్, గణేష్, అనురాధ, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, ఉదయ్‌భాస్కర్, వంశీ, కిరిటి, ఎన్.ఉపేందర్, నాగేశ్వరరావు, ప్రియ తదితరులు పాల్గొన్నారు.




# ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం పెద్ద ఆస్పత్రికి మోక్షం ఎప్పుడు..?

**నెలల తరబడి శానిటైజర్ సమస్య**

**పైపులు లీకుతో గోడల నిండా మలమూత్రాల వ్యర్థాలు**

**ఆస్పత్రి ఎదుట పివైఎల్, పిఓడబ్ల్యూ ఆందోళన**

ఖమ్మం,ఆగస్టు 30,ప్రభాతవార్త:



నెలల తరబడి శానిటైజర్ సమస్య అదే విధంగా పైపులు లీకుతో గోడల నిండా మలమూత్రాల వ్యర్థంలు కారుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాయని ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ప్రగతిశీల మహిళా సంఘం పివోడబ్లూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పివైఎల్ రాష్ట్ర నాయకులు మందా సురేష్‌లు విమర్శించారు. ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రం ముందు పివైఎల్ ప్రగతిశీల యువజన సంఘం పిఓడబ్ల్యూ ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మంజిల్లాకు ఆరోగ్య కేంద్రం అయినా ప్రభుత్వ హాస్పిటల్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ నాలుగువైపులా శానిటరీ పైపులు బ్లాక్, లీక్ అయి మలమూత్రాల వ్యర్థం గోడల నిండా కారుతున్నాయని లేబర్ రూమ్ నుండి మొదలుకొని ఆపరేషన్ థియేటర్, ఫస్ట్‌ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ బాత్రూంలు మొత్తం బ్లాక్ అయి కంపు కొడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మలమూత్రాల వ్యర్థం వాసన తట్టుకోలేక మెయిన్ గేట్ మూత వేశారే తప్ప బాగు చేయాలనే ఆలోచన రాలేదన్నారు. ఓపి డాక్టర్ రూమ్‌లు, పిడియాట్రిక్ విభాగాల్లో ఉండే హ్యాండ్ వాష్ సింక్‌లు కూడా లీక్ అయి చేతికి కట్లు వేసినట్లు బ్యాండెజ్ వేశారన్నారు. వేలాది మంది ప్రజలు వైద్యం కోసం హాస్పిటల్‌కి వస్తే ఉన్న రోగాలు పోయి కొత్త కొత్త రోగాలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని టిహాబ్‌లో రేడియాలజిస్ట్ లేక స్కానింగ్ కోసం ప్రైవేటు డయాగ్నస్టిక్ ల్యాబ్‌లను ఆశ్రయించి జేబులో ఉన్న కాస్త డబ్బులు కాజేసుకొనే పరిస్థితి ఉందని, ఓపిలో డాక్టర్ రాసే మెడిసిన్, ఫార్మసిలో లేక ప్రైవేట్ మెడికల్స్‌కి వెళ్లి తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడిందని హాస్పిటల్‌లో చూపించుకోవడానికి వచ్చే ప్రజలకు తగ్గట్లు వైద్య సిబ్బంది లేక ఒక్కొక్క సారి ఓపి కూడా దొరకడం లేదని ప్రభుత్వాలు మారిన ముగ్గురు మినిస్టర్లన్న పేదోని పెద్దాసుపత్రి మెరుగుపడటం లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి, పిఓడబ్ల్యూ ఖమ్మంజిల్లా ఉపాధ్యక్షులు ఝాన్సీ,జిల్లా సహాయ కార్యదర్శి శోభ, పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్, జిల్లా నాయకులు చందు, నగర కార్యదర్శి రవీందర్, అశోక్, జడ మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, చందు, వనిత, సింధు, అంజలి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అనుమతి తప్పనిసరి

**- ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**

పినపాక, ఆగస్టు 30 - ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రులు నిర్వహించే వారు స్తానిక పోలీసుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఈ బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ రాజకుమార్‌లు సూచించారు. గణేష్ నవరాత్రులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలోని గణేష్ మంటపాల్లో నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను ఎస్పీ ఆదేశాల మేరకు పలు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలో భాగంగా గణేష్ మంటపాల నిర్వాహకులు తప్పనిసరిగా స్థానిక పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, ఇందుకోసం ముందుగా నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్‌లో మంటపాల నిర్వాహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్‌లైన్‌లో అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. గణేష్ మంటపాల వదనద ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్

# వినాయకచవితి, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

### అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



**ఖమ్మం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** వినాయకచవితి, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో వినాయకచవితి పండుగ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ హిత, మట్టి గణేషులు ప్రతిష్ఠించేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. పిఓపి విగ్రహాలతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని, ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తేవాలన్నారు. మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ ఏర్పాట్లు చేయాలని, పెద్ద విగ్రహాల మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకునేలా కమిటీ ప్రతినిధులకు అవసరమైన సూచనలు అందించాలని, నిమజ్జనం సంబంధించి నిర్దేశించిన ప్రదేశాలలో పూర్తిస్థాయి బారికేడ్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టం త్రాగునీరు, లైటింగ్, మొబైల్ టాయిలెట్ నిర్వహించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్లను ఏర్పాటు చేయాలని గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, వారి వివరాలు ముందుగానే జిల్లా యంత్రాంగానికి అందించాలని మత్స్యశాఖ అధికారిని, నిమజ్జన పాయింట్ల వద్ద 108 వాహనాలు ఏర్పాటు చేయాలని, ప్రతి పాయింట్ వద్ద అలాగే మండల కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని,అధికారులు ఉత్సవ కమిటీ మెంబర్లతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని పండుగ నిమజ్జనం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల మరమ్మత్తులు చేయించాలని, విద్యుత్ వైర్లు వ్రేలాడకుండా చూడాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించాలని మండపాలలో గణేష్ ప్రతిమను ప్రతిష్టించే సమయంలో పోలీసు శాఖ సహాయపడుతుందని తెలిపారు. నిమజ్జనం వద్ద సిసి కెమెరాలతో



అన్ని శాఖల సమన్వయంతో కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజున రూట్ ప్లాన్ తయారుచేయాలని, షెడ్యూల్ ప్రకారం నిమజ్జనం త్వరితగతిన పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని, పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, స్తంభాద్రి ఉత్సవ కమిటీ బాధ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయండి

### బిజెపి రాష్ట్ర నేత తాండ్ర వినోద్‌రావు

**ఖమ్మం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఖమ్మంనగరంలోని 1టౌన్, 2టౌన్, 3టౌన్, అర్బన్ మండలాల్లో బిజెపి బూత్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం మండల అధ్యక్షులు పిల్లలమర్రి వెంకటనారాయణ, తాజ్ నోత్ భద్రం, కొణతం లక్ష్మీనారాయణ, కుమిలి శ్రీనివాస్‌రావుల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిలుగా బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు పాల్గొన్నారు. వారితో పాటు రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ మంద సరస్వతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు ఆరోగ్య భరోసా

### ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం మంత్రి పొంగులేటి సిఫారసు చెక్కుల పంపిణీ

**ఖమ్మం రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేద ప్రజలకు ఆరోగ్య భరోసా సాధ్యమవుతుందని ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకటరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరినాథబాబు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం సాయిగణేష్ నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు అందని చెక్కులను సైతం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని లబ్ధిదారులకు వాటిని అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. 55 మంది లబ్దిదారులకు సుమారు రూ.22లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది వీరారెడ్డి, బోడా వెంకన్న, ఏనుగు వెంకట్‌రెడ్డి, దందాల బాబు, తిప్పిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వెంపటి రవి, అంబేద్కర్,రానేరు మురళి, వెంకటనారాయణ, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ విద్యను అందించడమే లక్ష్యం





### ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు

### ప్రియదర్శినిలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

**ఖమ్మం,విద్యావిభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే తమ లక్ష్యమని ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఈ విద్యా సంవత్సరంగాను మొదటి సంవత్సర విద్యార్థినులకు కళాశాలలోకి స్వాగతం పలుకుతూ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులకు విద్యార్థులకు తమపై నమ్మకం ఉంచి తమ కళాశాలను ఎంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రియదర్శిని సంస్థలను ప్రారంభించడం వెనుక ప్రధాన ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అత్యుత్తమ విద్యను అందించడమని, మహిళా సాధికారతను పెంచడమే లక్ష్యమని అన్నారు. ఓరియంటేషన్ ప్రోగ్రామ్ అనేది కొత్త విద్యార్థులకు కొత్త వాతావరణంలో సర్దుబాటు చేయడమని వారిలో సంస్థ యొక్క తత్వం సంస్కృతిని పెంపొందించడమని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్ మాట్లాడుతూ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ విద్యార్థులకు వృత్తి నైపుణ్యం విలువల యొక్క ప్రాముఖ్యతను గుర్తించడంలో సహాయపడుతుందని అదే సమయంలో విద్యార్థి సంఘంలో ఆరోగ్యకరమైన బంధాన్ని ఏర్పరచడంలో వారికి సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, సిఎస్సి విభాగాధిపతి ఇంజమ్ నరసింహారావు, ఈసీఈ విభాగాధిపతి దారరి రమేష్, సిఎస్ఎం, ఎఐడిఎస్ విభాగాధిపతి ఎం.వెంకటేశ్వరరావు, హ్యూమానిటీస్, సైన్స్ విభాగాధిపతి గండు కుమారస్వామి, ఎంబిఏ విభాగాధిపతి పి.విజయలక్ష్మి, అధ్యాపకులు మొదటి సంవత్సర విద్యార్థినులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాంగో డిబి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా ఎస్‌బిఐటికి గుర్తింపు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:**




ప్రముఖ అంతర్జాతీయ సంస్థ మాంగో డిబి తమ కళాశాల యస్‌బిఐటిను సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా గుర్తించిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో సంస్థ ప్రతినిధుల నుండి సంబంధిత పత్రాలను అందుకున్నట్లు వారు తెలిపారు. ఎక్స్‌లెన్సీ కేంద్రంగా గుర్తింపు పొందటం ద్వారా తమ కళాశాల విద్యార్థులకు సంస్థచే ఆధునిక కోర్సులను అందించటంతో పాటుగా ఉద్యోగ అవకాశాలకు ప్రముఖ కంపెనీలు విచ్చేసే అవకాశం ఉందని వారు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఐసిటి అకాడమీ వారి సహకారంతో నిర్వహించిన మాంగో డిబి కోర్సులను తమ విద్యార్థులు మెరుగగా ఉపయోగించుకోవటంతో పాటు అద్భుత ప్రతిభను కనబరిచినందుకు గాను తమ కళాశాలకు ఈ గుర్తింపు దక్కిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. డెటాబేస్ రూపురేఖలను మార్చిన మాంగో డిబి వంటి ప్రఖ్యాత సంస్థలతో అనుసంధానం కావడం తమ కళాశాల విద్యార్థులకు సదవకాశం అని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు. రోజు రోజుకు పెరిగిపోతున్న డేటాను ఉపయోగించుకునే విధానాలపై శిక్షణ పొందటంతో ఉద్యోగ అవకాశాలలో రాణించవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాంగో డబి సంస్థ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ బసవదర్శన్, జగన్నాధన్, ఐసిటి అకాడమీ, సిఈఓ వి.శ్రీకాంత్, తెలంగాణ హెడ్‌బి గోపాల్, రిలేషన్‌షిప్ మేనేజర్ యస్‌కె.గౌస్‌పాషా, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు, డా.కె.స్ఫూర్తి టిపిఓ యన్.సవిత, కో-ఆర్డినేటర్ జి.ప్రభాకర్ పాల్గొన్నారు.

## శ్రీరామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సాంప్రదాయాలకు నిలయం అయినటువంటి శ్రీరామకృష్ణ విద్యాలయంలో ప్రతి సంవత్సరం లాగానే సామూహిక వరలక్ష్మి వ్రతం రెండు వందలకు పైగా ముత్తైదువలతో ఘనంగా పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినారు. పూజా సామాగ్రి, తీర్థ ప్రసాదాలు అన్ని పాఠశాల వారే ఏర్పాటు చేసి సాంప్రదాయంగా జరిపించారు. శ్రావణమాసంలోని ఆఖరి శుక్రవారం కావున ముత్తైదువులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా శ్రీకరి స్వర్ణలత వచ్చిన మహిళలకు శ్రావణ శుక్రవారం గురించి వరలక్ష్మి వ్రత వైభవం గురించి తెలియజేశారు. ప్రధానాచార్యా సంతోషాగౌతం మాట్లాడుతూ వచ్చిన మాతలు అందరూ చాలా బాగా ఏర్పాట్లు చేశారని సంతోషంగా ఆశీర్వదించారన్నారు. కార్యక్రమంలో పాఠశాల విభాగ్ కార్యదర్శి వేమవరపు సుబ్బారావు, కమిటీ సభ్యులు గుంటి ఆశోక్, మతాజీలు, పోషకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం

**- మణుగూరులో సిద్ధ ఈకేవో బైక్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*

ఎలక్ట్రికల్ బైక్‌ల వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం ఉంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలో సిద్ధ ఈకేవో తేజస్ కంపెనీ ఎలక్ట్రిక్ బైక్‌ల షోరూమ్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఎలక్ట్రికల్ బైక్‌ల వలన ఖర్చు తుక్కువగా ఉంటుందని, వాతావరణ కాలుష్యం కూడా ఉండదని అన్నారు. రైతులకు, ఉద్యోగులకు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారికి ఖర్చు తక్కువ అవుతుందన్నారు. మారుమూల ఏజెన్సీలో షోరూమ్ ఏర్పాటుచే యడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ యాజమాన్యం, పలు రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ షోరూమ్‌ల నిర్వాహకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం పది గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళల ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*




కోల్‌కత వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ జమాతే ఇస్లామీ హింద్, గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు పట్టణంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. మణుగూరు సురక్షా బస్టాండ్ నుంచి తెలంగాణ చౌరస్తా, సినిమాహాల్ సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్మాఆలం, ఫర్జాన, యాస్మిన్, షాహీన్, సారిక, నేహా, జాహేరియా, హర్షియా, మారియా అఫ్రీద్, ముస్లిం మత పెద్దలు సిరాజ్, రఫీ, అల్తాఫ్, నిజాముద్దీన్, జలీల్, సర్వర్, అబ్దుల్ రహీం, ఇలియాజ్, బాబా, అబ్దుల్లా, గఫార్, ఇస్మాయిల్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు వర్కర్లకు 10శాతం లాభాలవాటా చెల్లించాలి

**- మణుగూరు ఏరియా పర్సనల్ మేనేజర్‌కు ఇఫ్టూ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కాంట్రాక్టు కార్మికులకు 10శాతం లాభాలవాటా చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం ఏరియా పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాష, ఎ.మంగీలాల్, కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ డీఎం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*



మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఈ నెల 31న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె.శ్యాంసుందర్ శనివారం తెలిపారు. సాయంత్రం 3గంటల నుంచి 4గంటల వరకు మణుగూరు డిపో పరిధిలోని అశ్వాపురం, మొండికుంట, బయ్యారం, కరకగూడెం తదితర ప్రాంతాల ప్రజలు డిపో అభివృద్ధి, సౌకర్యవంతమైన ప్రయాణాలు తదితర అంశాలు, సమస్యలపై సలహాలు, సూచనలు అందించాలని కోరారు. అమూల్యమైన సలహాలు, సూచనల కోసం 9959225963, 7382858121 నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు.

## క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించకపోతే జీఎం ఆఫీసు ముందు దీక్షలు చేస్తాం

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించకుంటే జీఎం కార్యాలయం ముందు దీక్షలు చేస్తామని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం పీవీకాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో క్వార్టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించకుండా యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందని, ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. యాజమాన్యానికి లాభాలు, గెలిచిన కార్మిక సంఘాలకు పైరవీలపై మాత్రమే పట్టింపు ఉందని అన్నారు. కార్మికసంక్షేమాన్ని గాలికివదిలేశారని ఆరోపించారు. ఏరియాలో జనరల్ క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించక 7నెలలు అవుతుందన్నారు. వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించి కార్మికులకు క్వార్టర్లు అందజేయాలని లేనిపక్షంలో కార్మికవర్గాన్ని కలుపుకొని దీక్షలు చేపడతామని ఆయన తెలిపారు.

## మణుగూరు మండలంలో వ్యవసాయ అధికారుల పర్యటన

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*



మణుగూరు మండలంలో శుక్రవారం వ్యవసాయశాఖ అధికారులు పర్యటించారు. ఆయా గ్రామాల్లో రుణమాఫీ కానీ రైతుల రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు, భూముల వివరాలు సేకరించి వారి ఫోటోలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కొమరం లక్ష్మణరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**- కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క**

*పినపాక, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*





రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జానంపేట గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.. జానంపేట గ్రామానికి చెందిన కట్టం సాయి (22) యువకుడు ద్విచక్రవాహనంపై ఇటికి వెళ్లే క్రమంలో ప్రధాన రహదారిపై గేదె అడ్డుగా రావడంతో అదుపుతప్పి ద్విచక్రవాహనం రోడ్డుపై పడగా యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు యువకుడిని మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. మృతుడు సాయి మంత్రి సీతక్క కుమారుడు దనసరి సూర్య అభిమాని. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క హుటాహుటిన మణుగూరుకు చేరుకున్నారు. ఆస్పత్రి మార్చురీలో ఉన్న సాయి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

## ముంపు ప్రాంత ప్రజలను మెట్ట ప్రాంతాలకు తరలించాలి

**-ఎమ్మెల్యే పాయంకు వినతి**

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుని శుక్రవారం సామాజిక కార్యకర్త నల్లమోతు సురేష్, వరద బాధితుల పోరాట కమిటీ నాయకులు ముత్యాల సత్యనారాయణ కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గ్రామ పంచాయతీ పరిధిలోని భాస్కర్ నగర్, ఎస్టీ కాలనీ(చంద్ర పుల్లారెడ్డి నగర్) ప్రతి సంవత్సరం వర్షాకాలం వరదలు వచ్చినప్పుడల్లా ముంపుకు గురి అవుతుంది. ముంపుకు గురి అవుతున్న ప్రాంతాలను మెట్ట ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఈ కాలనీ వాసులకు మెట్ట ప్రాంతంలో భూములను కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరద బాధితుల సమస్యలను తప్పక్కుండా పరిష్కారిస్తమని హామీ ఇచ్చారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 రూపాయలను వెంటనే చెల్లించాలి

## ఎన్ఎఫ్ ఐడబ్ల్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతా దేవి

*బోనకల్, ఆగస్టు 30,, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక టైన మహాలక్ష్మి పథకాన్ని పూర్తాస్థాయిలో అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతా దేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి తో కలిసి ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు పరచాలని ఆమె కోరారు. ప్రభుత్వం ఆరు గంటల అమలులో భాగంగా ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి పథకం, పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం మాత్రం అమలు చేయడం లేదన్నారు రూ 500 రూపాయలకే గ్యాస్ ఇవ్వడంతో మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. డిసెంబర్ నెల ఇప్పటివరకు ఎందరో యువతులు పెళ్లిళ్లు చేసుకున్నారని వారికి రావలసిన కళ్యాణ లక్ష్మి పథకం 150000 రూపాయలతో పాటు 10 గ్రాముల బంగారాన్ని వెంటనే అందచేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించడానికి కావాల్సిన స్థలాల సేకరణ చేయటంతో పాటు స్థలాలు ఉన్నవారికి వీలైనంత పథకాన్ని అమలుపరచి ఇల్లు కట్టించి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య మండల నాయకురాలు ఆకిన రేణుక, వెంగళ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన హామీలను అమలు చేయాలి

## విద్యాకమిషన్ నియమించాలి

*బోనకల్, ఆగస్టు 30,, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులన్నింటిని వెంటనే చెల్లించాలని, 4 డీఏలను మంజూరు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, తెలంగాణ 2వ పీఆర్సీ ని జూలై 2023 నుండి అమలు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు శుక్రవారం డిమాండ్ చేశారు. స్థానిక గురుకుల పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడిచినప్పటికిని, ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి విద్యా రంగంలో మార్పులు తీసుకురావాలని, ప్రతి పాఠశాలలో నర్సరీ, కేజీ క్లాసులు ప్రారం భించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరు చేసి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, పర్యవేక్షణ అధికారుల ఖాళీలను నింపుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మిగిలిపోయిన హైస్కూల్ హెడ్మాస్టర్ల స్కూల్ అసిస్టెంట్లు ఖాళీలకు వెంటనే పదోన్నతులు నిర్వహించి విద్యార్థుల విద్యాభ్యాసానికి నష్టం లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలను అంగన్వాడీలకు అప్పజెప్పాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఈ సందర్భంలోజిల్లా ప్రధాన కార్యదర్శితో పాటు జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, ఐక్య గురుకులాల రాష్ట్ర కన్వీనర్ దూలం ఎల్లయ్య, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బబి ప్రీతం, గుగులోతు రామకృష్ణ, పి గోపాల్‌రావు, సదాబాబు, గురుకుల బాధ్యులు రాజేశ్వరరావు, శ్రీదేవి పాల్గొన్నారు.



# శ్రీకాంత్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కందుల పాపారావు

*బోనకల్, ఆగస్టు30, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ని బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందుల పాపారావు మర్యాదపూర్వకంగా డీఎస్ఎస్ భవన్ మాసబ్ ట్యాంక్‌లోని తమన యొక్క కార్యాలయం ఎదురుగా శుక్రవారం హైదరాబాదులో కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు నా వంతు సహాయ సహకారాలు అందించి అర్హత కలిగిన వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అర్హత కలిగిన గీత కార్మికులకు అతి కొద్ది రోజుల్లో నూతన పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని ప్రమాదవశాత్తు గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియారూ. 5లక్షలు పెంచడం జరిగిందని, గీత కార్మికులకు ప్రభుత్వమే సబ్సిడీ ద్వారా చెక్కులను పంపిణీ చేస్తుందని తెలిపారు.

# దుమ్ముగూడెం మండలంలో సుడిగాలి పర్యటన చేసిన పొదెం వీరయ్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య దుమ్ముగూడెం శుక్రవారం సుడిగాలిపర్యటన నిర్వహించారు. తొలుత దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పొదెం వీరయ్యను సాదరంగా ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం అమ్మవారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రోగుల వద్దకు వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఈ రెండునెలలు వైద్యఆరోగ్య సిబ్బంది, ప్రజా ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండిప్రజలకు వైద్యసేవలందించాలనిఆయన తెలిపారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనుల పట్ల శ్రద్ధ తీసుకుని ఎప్పటికప్పుడుపల్లెలు పరిశుభ్రంగాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని దుమ్ముగూడెం ఎంపీడీవోను చరవాణి ద్వారా ఆదేశించారు.

-సీనియర్ కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరెడ్డి సీతారామారావును పొదెం వీరయ్య పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన సీతారామరారావును దుమ్ముగూడెంలోని ఆయన స్వగృహంలో కలిసారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని, ప్రజలకు పారనఈకి సేవలిదించాలని ఈ సందర్భంగా పొదె వీరయ్య ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడునల్లపు దురాగనప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీత్, మాజీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, నాయకులు నటరాజస్వామి, శిరపు అప్పలరెడ్డి, పూజారి సూర్యచంద్రరావు, కుంజా శ్రీనివాసరావు, కెల్లా శేఖర్, తెల్లం హరికృష్ణ, తెల్లం భీమరాజు, లంకా రాంప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పర్ణశాల రామయ్యకు పునర్వసు కళ్యాణం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారికి ఆలయ అధికారులు ఆధ్వర్యంలో పునర్వసు మాస కళ్యాణం నిర్వహించారు. ప్రతి నెల శ్రీరాముని జన్మ నక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం రోజున స్వామి వారి కళ్యాణాన్ని పర్ణశాల దేవాలయంలో నిర్మించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా శుక్రవారం విశ్వక్సేన, పుణ్యాహవచనం, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ స్వామి, వారికి, అమ్మవారికి సమర్పించారు. అనంతరం స్వామి వారి, అమ్మవారి యొక్క వంశ ప్రవరలు మహాసంకల్పం, మంగళాష్టకాలు, జీలకర్రబెల్లం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ తదితర కళ్యాణ క్రతువును వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన భక్తులే కాకుండామట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేక మంది భక్తులు స్వామి వారి మాస కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఆలయ ముఖ్య అర్చకుడు మదన్‌మోహనాచార్యులు, శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, పలువురు దేవాలయ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్ అధికారుల మెరుపుదాడులు

## -రూ.5లక్షల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు విస్తృతదాడులు చేశారు. గుట్టుచప్పుడు కాకుండా గుట్కాప్యాకెట్లు అమ్ముతున్న వారి షాపులలో ఆకస్మిక దాడులు చేశారు. టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించగా కూనవరం రోడ్డులోని రెడ్‌క్రాస్ బిల్డింగ్ ఎదురుగా ఒక గోదాములో అక్రమంగా నిల్వఉంచిన గుట్కా, పాన్‌మసాలా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.5లక్షల వరకు ఉంటుందని వెల్లడించారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరాహార దీక్షలు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు మాలమహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. రాజ్యాధికారం వైపు అడుగుల పడుతున్న నేపథ్యంలో దళితులు ఎక్కడ అధికారం చేపడతారోనని దళితుల ఐక్యతను చూసి ఓర్వలేక అధికారంలో ఉన్న అగ్రకులస్తులు దళితులను రెచ్చగొట్టి దళితులను విడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వర్గీకరణ ఆమోద తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసే వరకు ఉద్యమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్గీకరణ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్‌రాజ్, దేగల వంశీ, శివ, సరెళ్ళ వెంకటేష్, శ్రీను, సందీప్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష

*సారపాక ప్రభాతవార్త:*

2024-2025 సంవత్సరంలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయబోవు విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించుటకు నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారు సెప్టెంబర్ 1న ఆదివారం ఉదయం 9:30 నిమిషాలకు బ్రిలియంట్ స్కూల్, కాలేజ్ నందు నిర్వహించినున్నట్లు బ్రిలియంట్ నోదయ కోచింగ్ చైర్మన్ బిఎస్ఆర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. నవోదయ మోడల్ పరీక్ష వ్రాయబోవు విద్యార్థులు ఒకరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరని, పూరిన వివరాలకు బ్రిలియంట్ స్కూల్ సారాపాక 9866283566, 7675040619 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# గణేష్ మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

### -పేట సిఐ కరుణాకర్

*దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీస్‌ల అనుమతి తప్పనిసరి అని అశ్వారావుపేట సిఐ కరుణాకర్ పేర్కొన్నారు. శుక్రవారం దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను నిర్వాహకులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, తప్పనిసరిగా పోలీస్‌ల అనుమతి తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం ముందుగా నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ మొదలైన సమాచారాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్‌లో ఉంచాలన్నారు. ఆన్‌లైన్ నమోదు అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని అన్నారు. మండపాల వద్ద డిజెలు ఏర్పాటు చేయవద్దని, ట్రాఫిక్‌కు



అంతరాయం కలిగించవద్దని, తప్పనిసరిగా ఒక వలెంటీర్ మండపం వద్ద ఉండాలని, మండపాల వద్ద అసభ్య నృత్యాలు చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయాల వద్ద ధర్నా

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయాల వద్ద ధర్నా చేపట్టి సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయా లన్నారు. అదే విధంగా షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయా లని, అటవీహక్కుల చట్టం ప్రకారం పోడుభూములకు హక్కు పట్టాలు ఇవ్వా లని, కొత్త రుణాలు ఇవ్వాలని, రైతుభరోసా, పంట బీమా అమలు చేయాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలని, వ్యవసాయ కార్మి కులకు రూ.12వేల జీవన భృతి అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంగాల కన్నయ్య, కణితి



జోగారావు, కారం రాజులు, సోడెం లక్ష్మడు, వెంకటేష్, గంగరాజు, పోతురాజు, పరమేష్, గోపాలరావు, కంగాల భూలక్ష్మి, గంగమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూలు లెక్కలు చెప్పాలి

*దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీలో వసూలు చేస్తున్న పన్నులకు లెక్కలు చెప్పాలని, అవి మీ జేబులు నింపుకోవడానికి కాదు అని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రైతు సంఘ నాయకులు పందూరి వీరబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అధికారులు సిబ్బందికి అధికారం ఇస్తే ఊరుమీద పడి ఇంటి పన్నులు వసూళ్ళ పేరుతో వసూలు చేసి కొందరి నాయకుల అండతో సెక్రటరీ గొంతునొక్కి జేబుల్లో వేసుకుంటున్నారని ఆరోపించారు. ఆలా వసూలు చేసినవి పంచాయతీలో వీధిలైట్‌లు, బ్లీచింగ్ తదితర వాటికి ఉపయోగించాలి కాని స్వలాభం కోసం కాదన్నారు. మీరు చేసిన తప్పులను సరిచేసుకోవాలని లేకుంటే ప్రజలే బుద్ధిచెబుతారని అన్నారు.

# వెంటనే బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టాలి

*రుద్రంపూర్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*


బీజేపీ మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టాలని ప్రతీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు 200 సభ్యత్వాలు చేయాలని కోరారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీ బీజేపీ అని, ఈసారి గతం కన్నా ఎకునకవ సభ్యత్వం చేసి బీజేపీ పార్టీ గత రికార్డుని బ్రేక్ చేయాలని కోరారు. పార్టీ సంస్థాగతంగా బలంగా ఉండాలంటే సభ్యత్వ నమోదు అత్యధికంగా చేయాలని మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రతీ ఒక్కరినీ ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడే రమేష్, సత్యనారాయణ, స్వప్న, రతన్ పాసి, బడే మురళి, రుద్ర పాసి పాల్గొన్నారు.



# ముచ్చర్ల క్రాస్ రోడ్డులో సమీకృత గురుకులం ను ఏర్పాటు చేయాలి

### టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు డిమాండ్

*కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డులో సమీకృత గురుకులం ను ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మల్లెంపాటి అప్పారావు, జిల్లా నాయ కులు కర్నాటి అశ్విన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కామేపల్లిలో వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం రూ.5వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న 30 సమీకృత గురుకులాలలో ఒక దానిని కామేపల్లి, కారేపల్లి, ఏన్కూరు,రఘునాథపాలెం మండలాలను కలిపి ముచ్చర్ల క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కామేపల్లి, కారేపల్లి ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతాన్ని అధికారంలో ఉన్న ఏ మంత్రి కూడా సరిగా పట్టించు కోలేదన్నారు. సగటు మనిషి తలసరి ఆదాయం కూడా జిల్లాలోని మిగతా ప్రాంతాలు వారి కన్నా చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. తరతరాలుగా వివక్షతకు గురవుతున్న ఈ ప్రాంతానికి ఈ సమీకృత గురుకులాన్ని కేటాయించి పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# స్వచ్ఛభారత్ నిర్వహణ పరిశీలన

*నూతనకల్,30ఆగస్ట్,ప్రభాతవార్త:*

ఉపాధిహామీ పథకం గ్రామ పంచాయతీ నిధులతో గ్రామాలలో నిర్వ హిస్తున్న చెత్త సేకరణ,పారిశుధ్య నిర్వహణ చేయాలని ప్రత్యేక అధికారిణి, నూతనకల్ ఎంపిడివో సునీత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్న నేల,మామిళ్ల మడవ గ్రామాలలో పారిశుధ్య పనులను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శ్రీరాములు,వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఉమా అశోక్,సిబ్బంది పాల్గొన్నారు.




# మట్టి విగ్రహాలను పూజించండి

### -మేముసైతం పౌండర్ రవి

*దమ్మపేట రూరల్ ,ఆగష్టు 30 ప్రభాతవార్త :*



ప్లాస్టర్ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన గణపతి ఉత్సవ విగ్రహాలను పూజించండి. మట్టి విగ్రహాలను పూజిం చండి. అంటూ పలు గ్రామాలలో మేము సైతం ఫౌండర్ తంబళ్ళ రవి కుమార్ ప్రచారం చేస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం స్థానిక గోపాల పురం, బంజర, గొల్లగూడెం గ్రామా లలో ఆయన తన సహచర సభ్యులతో కలిసి మట్టి విగ్రహాలను పూజించడం వలన కలిగే ప్రకృతి ప్రయెజనాల గురించి వివరించారు. ముఖ్యంగా గణపతిని పూజించిన అనంతరం నిమర్జన సమయంలో చెరువులలో, నీటి ప్రవాహాలలో విగ్రహాలను వదిలినప్పుడు అవి నీటిలో అతి సునా యాసనంగా కరిగిపోయేవిగా ఉండాలన్నారు. వాటి వలన నీటి కాలు ష్యం నుండి బయటపడవచ్చునన్నారు. అంతే కాకుండా విగ్రహాలకు వేసే ఇతరత్రా రంగుల వలన కూడా కాలుష్యం వస్తుందన్నారు. న్యాచురల్‌గా ఉన్న విగ్రహాల ద్వారా శ్రేష్టత తో పాటుగా కాలుష్య ప్రమాదాలనుండి కూడా ఎదర్కొనడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాగేంద్ర బాబు, రాము, ముత్యాలరావు, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

*దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:*



ఎటువంటి షరతులు లేకుండా రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలని ఎఐపికెఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని, షరుతులు, కొర్రీలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, అవసరమైన వారికి కొత్తరుణాలు ఇవ్వాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలని, 2006 అటవీహక్కుల చట్టం ప్రకారం అర్హులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాస్తవ సాగుదారులందరికి రైతుభరోసా ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులక రూ.12వేల జీవన భృతి అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమర్లపూడి రాము, పందూరి వీరబాబు, కుర్సం ముత్యాలరావు, వాడె గిరి, కేసరి వెంకటేష్, వెంకటేశ్వరావు, ముక్తేశ్వరి, నాగమణి, నాగరాజు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులకు ఆహ్వానం

*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోపి ఓ ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, ఇంగ్లీష్, ఎకనామిక్స్, హిస్టరీ పోస్టులకు సంబంధించి సెప్టెంబర్ 4వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు అందజేసిన అనంతరం కళాశాల ప్రాంగణంలో సెప్టెంబర్ 6న ఇంటర్వ్యూ ఉంటుందని పేర్కొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి




**మండపాల ఏర్పాటు రిజిస్ట్రేషన్ తప్పనిసరి**
**ఉదయం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు మాత్రమే మైక్ సిస్టం వినియోగించుకోవాలి**
**ఏసిపి రెహమాన్, సిఐ సాగర్**

**వైరా, ఆగస్ట్30,ప్రభాతవార్త:** గణేస్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసిసి రెహమాన్, సిఐ సాగర్ పేర్కొన్నారు. వైరాలో శుక్రవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు శాంతి కమిటీ సభ్యులతో వినాయక నవరాత్రి విగ్రహాల ఏర్పాట్లు బందోబస్తుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండపాల వద్ద డిజేలకు అనుమతి లేదని, నియమ నిబంధనలు మండప నిర్వాహకులు కమిటీలు తప్పక పాటించాలన్నారు. గణేష్ మండపాలు నిర్వాహకులు కమిటీల వివరాలు మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్‌తో కూడిన ఫ్లెక్సీలు మండపంలో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా శోభయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్ట బందోబసునత ఏర్పాటు చేస్తామన్నారు.ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రద్దీపై ఉండే రోడ్లపై విగ్రహాలు పెట్టవద్దని, దరఖాస్తు పెట్టే ముందు విద్యుత్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, రెండు మైకులతో కూడిన స్పీకర్లు మాత్రమే అనుభవించబడతాయని, ఉదయం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు మాత్రమే మైక్ సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని రెహమాన్ తెలిపారు. అన్నదాన కార్యక్రమం ఇతర సాంస్కృతి కార్యక్రమాలు ఉంటే ముందుగా పోలీసులకు తెలపాలని, గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు అసభ్యకర నృత్యాలు చేపట్టకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల, వైరా ఎస్సైలు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు





**- శిబిరానికి విశిష్ట ఆదరణ - ఉచితంగా మందులు పంపిణీ**

**వైరా, ఆగస్ట్30,ప్రభాతవార్త:** వైరా కమ్మవారి కళ్యాణ మండపంలో శుక్రవారం ఎన్ఆర్ఐ ఫౌండేషన్, కాకతీయ ఫౌండేషన్, బోడేపూడి వైద్యశిబిరం, కమ్మజన సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో వైరా ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ వారి సౌజన్యంతో శుక్రవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని కమ్మజన సేవా సమితి అధ్యక్షుడు అడపా అప్పారావు కమ్మ వారి కళ్యాణ మండపంలో ప్రారంభించారు. అనంతరం వైరా కమ్మ సేవా సమితి అధ్యక్షుడు చింతనిప్పు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో అడపా అప్పారావు, కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ వెనిగళ్ల శ్రీనివాసరావు మాట్లాడారు. తూబాటి శివశంకర్, చావా వినయ్, బసవతారకం వైద్య సిబ్బంది డాక్టర్ శ్రావణకుమారి, డాక్టర్ సులోచనరాణి, డాక్టర్ రవిశంకర్, డాక్టర్ శాంతిని, క్యాంపు కోఆర్డినేటర్ పాపినేని ఆదిత్య సేవలు అందించారు. గ్రామ ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారన అయినచో అటువంటి వారికి హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి పంపించి ఆరోగ్యశ్రీ క్రింద ఉచితంగా చికిత్సలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా ఈ శిబిరానికి వైరా, బోనకల్, తల్లాడ, కొణిజర్ల, మధిర మండలాల్లోని బ్రాహ్మణపల్లి, సిరిపురం, పాలడుగు, రాపల్లి, అష్ణగుర్తి, పల్లిపాడు తదితర గ్రామాల నుండి వచ్చిన వందలాది మంది ప్రజలకు సుమారు రూ.10వేలు విలువైన సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, బ్రెస్ట్ స్క్రీనింగ్‌కు సంబంధించిన మమో గ్రాఫ్, ఎక్స్‌రే అల్ట్రా సౌండ్ స్కానింగ్ వంటి అనేక రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. శిబిరానికి వచ్చిన సాధారణ రోగులకు కూడా వారి వారి జబ్బులను బట్టి వైద్యులు సూచించిన మందులను ఉచితంగా అందజేశారు.మెగా శిబిరంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కార్యక్రమ నిర్వహణ సంస్థల ప్రతినిధులు, ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్, కమ్మసేవ సమితి, బోడేపూడి వైద్యశిబిరం బాధ్యులు మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, బొంతు సమత, సామినేని నాగేశ్వరరావు, పెద్దినేని రాధాకృష్ణ, పారుపల్లి ఝాన్సి, మచ్చా మణి, కె.రాములమ్మ, ప్రమీల, రాయల రవి, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, అఫ్జల్, బెల్లం రాధాకృష్ణ, చావా వెంకటేశ్వర్లు, శివనారాయణ, ఆళ్ళ నాగేశ్వరరావు, ఏడునూతల రవికుమార్, డాక్టర్ కాపా మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఠాగూర్ కళాశాల విద్యార్థులు, వాలంటీర్ సేవలు అందించారు.

# సీజనల్ వ్యాధులు ప్రజలకుండా విస్తృతమైన చర్యలు

**వార్డుల వారీగా మార్పులు చేర్పులు పంచాయతీ కార్యదర్శి**



**కారేపలి, ఆగస్టు 30, ప్రభాతవార్త:** పంచాయతీ ఓటరు జాబితాను వార్డుల వారీగా మార్పులు చేర్పులు చేస్తున్నట్లు భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శి గుగులోతు సురేష్ తెలిఎపారు భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీకి సంబంధించిన ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులను పంచాయతీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది కలిసి ఓటర్ల జాబితా ఆధారంగా వార్డు విభజన చేపడుతున్నారు ఒక కుటుంబలోని ఓటర్లంతా ఒకే వార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు ఒక వార్డులో నివాసం మరో వార్డులో ఓటు ఉంటే వాటిని గుర్తించి వవారి వార్డులోనే ఓటు ఉండేలా చూస్తున్నారు చనిపోయిన ఓటర్లు ఇతర పట్టణాలు, గ్రామాలకు వలస వెళ్లిన ఓటరన్లను ప్రత్యేకంగా గుర్తిస్తున్నారు వార్డుల వారీగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఫోటోతో కూడిన ఓటరు జాబితాను సిద్ధం చేస్తున్నారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విస్తృతమైన చర్యలు చేపటట్టామన్నారు రహదారుల ప్రక్కన చెత్తాచెదారాన్ని తొలగించడం తోపాటు డ్రైనేజీలు శుభ్రం చేస్తున్నట్టు తెలిఎపారు దోమల నివారణలో భాగంగా ఇండ్లలో నీళ్ల నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు పారిశుధ్య నివారణలో గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

## కేజీబీవీ లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**ఇన్చార్జి ఎంపీడీవో, కార్యదర్శి**

**కారేపల్లి, ఆగస్టు 30,, ప్రభాతవార్త:** కారేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవాం ఇన్చార్జి ఎంపీడీవో వై. రమేష్, పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ ల ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్యం పనులు నిర్మహించారు విద్యాలయ ఆవరణలోని చెత్త చెదారాన్ని, ఏపుగా పెరిగిన ముళ్ళపొదలను కట్ చేయించి, తొలగించారు అదేవిధంగా గోడల మీద ఉన్న చెత్త మొక్కలను సైతం ఏరి పారవేశారు నీరు నిల్వ ఉన్న మురికి గుంటలలో ఆయిల్ బాల్స్ వేశారు తడి తడిగా ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు బాత్రూంలను శుభ్రంగా కడిగి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# సాయి మందిరంలో సామూహిక కుంకుమార్చన పూజలు





**శ్రావణ వర మహాలక్ష్మి ప్రత్యేక పూజలు**
**పెద్ద సంఖ్యలో మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు**

**వైరా, ఆగస్ట్30,ప్రభాతవార్త:** వైరాలోని సాయినగర్‌లో ఉన్న షిరిడి సాయి మందిరంలో చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి దేవికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిర ప్రాంగణంలో శ్రీసాయి వాసవి మహిళా భజన బృందం శ్రీషిరిడి సాయి మందిర కమిటీ వారి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. కుంకుమార్చన పూజల్లో 300 మంది మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు ఉదయాన్నే లేచి ఇంటిని శుభ్రం చేసుకొని తలారా స్నానం చేసి ప్రసాదం వండి పండ్లు పూజలు అక్షింతలతో అమ్మవారిని పూజించి నైవేదనయం పెట్టి వరమహాలక్ష్మి కరుణించేలా మనసులో తలచుకొని మహాలక్ష్మి అష్టోత్తరం లలిత సహస్రనామాలు పఠించారు. ఈ మాసంలో చివరి వారం కావడం వలన మరింత ప్రత్యేకంగా సందడిగా శుక్రవారం పూజలు వ్రతాలు నిర్వహించుకున్నారు. చివర వారం చేసుకునే వరలక్ష్మి వ్రతంలో కాని ప్రత్యేక పూజలు చేసి ముత్తైదువులను పిలిచి వాయనం తాంబూలాలు ఇవ్వడం వారి ఆశీర్వాదం తీసుకోవడం ఎంతో ముఖ్యమైందిగా భావిస్తారు. అయితే పూజ చేసుకునే వారి నుండి తాంబూలం తీసుకుంటే పెళ్లి కాని అమ్మాయిలకు తొందరగా పెళ్లి అవుతుంది నమ్మకం చాలా మందిలో ఉంది. వరమహాలక్ష్మి వివిధ రూపాల్లో కరుణిసున్తందని, అదేవిధంగా పెళ్లకాని అమ్మాయిలకు అన్ని సమస్యలు తొలగిపోయి పెళ్లి జరిగి అనుకూలత ఇస్తుందని నమ్మకంతో భక్తితో ఉపవాసం ఉండి పూజ చేసుకొని ముత్తైదువు నుండి తాంబూలం అందుకున్నారు. శ్రీసాయి మహిళా భజన బృందం మహిళలందరూ అమ్మవారి నక్షత్ర హారతిలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ పూజా కార్యక్రమాల్లో శ్రీసాయి వాసవి మహిళా భజన బృందం మహిళలు, శ్రీషిరిడి సాయి మందిరం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సంత దేవాలయంలో సామూహిక కుంకుమ పూజ

**కారేపల్లి, ఆగస్టు 30,, ప్రభాతవార్త:** శ్రావణ మాసంలో చివరి శుక్రవారం కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సంత స్వామివారి కల్యాణ మండపం నందు ముత్తయిదువులు సామూహిక కుంకుమపూజ చేశారు. పూజారులు వలివేటి సురేందర్ శర్మ, సతీష్ శర్మలు మహిళలచే ప్రత్యేక పూజలు చేయించారు. పూజకు అవసరమైన సామాగ్రిని దేవాలయం వారే సమకూర్చారు. పూజల అనంతరం మహిళా భక్తులకు లక్ష్మీదేవి ప్రతిమ, జాకెట్ ముక్క, అరడజన్ గాజులు, చేతికి రక్షకవచాలు అందించడం తో పాటు, తీర్థ ప్రసాదాలను సైతం దేవస్థానం వారే వితరణ చేసారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఈ సంవత్సరం మండల ప్రజలకు అంతా మంచే జరగాలని దేవతలను ప్రార్థించాయని తెలిపారు కాగా ఈ దేవస్థానం చరిత్ర లో కుంకుమ పూజ నిర్వహించడం ఇదే తొలిసారి అని భక్తులు తెలిపారు భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేయడంలో వాసిరెడ్డి సంపత్ సహకరించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు మూడ్ మోహన్, పీ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ పారిశుధ్య, పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

**కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్స్, సిబ్బందికి సూచించిన ఎమ్మెల్యే**

సత్తుపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:

వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకుగాను పట్టణంలోని అన్ని వీధుల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ కౌన్సిలర్స్ కు మరియు మున్సిపల్ సిబ్బందికి సూచించారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన మున్సిపాలిటీ సాధారణ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ మాట్లాడుతూ పట్టణంలోని 23 వార్డులలో పారిశుధ్య కార్యక్రమాలు మరియు పరిశుభ్రతపై ప్రతి వార్డు కౌన్సిలర్ దృష్టి పెట్టాలని వార్డులలో డ్రైనేజీలు, నాళాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి దోమల నివారణకు బ్లీచింగ్ మరియు ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని కౌన్సిలర్స్ ను, మున్సిపల్ సిబ్బందిని కోరారు. ఇప్పటికే పట్టణంలో జ్వరాల భారిన పడి ప్రజలు నానా అ వస్థలు పడుతున్నారని, ప్రతి వార్డులో కౌన్సిలర్లు బాధ్యతలు తీసుకొని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి



జ్వరాలను నిర్మూలించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ ప ర్సన్ తోట సుజలారాణి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కంటె నాగలక్ష్మి, మందపాఇటి పద్మవతి జ్యోతి, మల్లూరు పద్మావతి అంకం రాజు, ఎ. విజయ నిర్మల, దేవరపల్లి ప్రవీణ్, షేక్. చాంద్‌పాషా తదితర కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ మోటార్ల, ట్రాక్టర్ల పరికరాల చోరీ ముఠా అరెస్ట్

**- II మందిని రిమాండ్‌కు తరలింపు**

**- వీరిలో ఇద్దరు మైనర్లు**

పెనుబల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

చెడు అలవాట్లకు బానిసై, విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి, సులువైన మార్గంలో డబ్బు సంపాదించేందుకు చిల్లర చిల్లర దొంగతనాలకు పాల్పడుతూ, తరువాత విద్యుత్ మోటార్లు, ట్రాక్టర్ల పరికరాలు చోరి చేస్తున్న 11 మంది ముఠాను వియం. బంజర్ పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తు లింగయ్య, వియం. బంజర్ ఎస్సై వెంకటేష్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని సూరయ్య బంజర్ తండాకు చెందిన కేళోత్ రవి, కొరసా భిచ్చా నాయక్, కేళోత్ సక్రియా, కేళోత్ శ్రీహరి, భుక్యా గోపాలస్వామి, వాంకుడోత్ గోపాలకృష్ణ, భుక్యా రవీంద్రబాబు, తెల్లయ్య, వాంకుడోత్ ఉపేంద్రతో పాటు మరో ఇద్దరు మైనర్లు వీయం. బంజర్ గ్రామంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా వియం. బంజర్ ఎస్సై అదుపులోకి తీసుకుని విచారించగా వారు చేసిన దొంగతనాలు బయటపడ్డాయి. వీరు సాగర్ కాలువ పైన,



చెరువుల వెంబడి, వ్యవసాయ పొలాల్లో రైతులు అమర్చిన విద్యుత్తు మోటార్లు, ట్రాక్టర్లకు సంబంధించిన వ్యవసాయ పనిముట్లను చోరి చేసి, విద్యుత్ కేబుల్స్, సర్వీస్ వైర్లు తదితర వాటిని చోరి చేసి, అక్కడక్కడ విక్రయిస్తూ ఉండేవారు. 8 బ్యాటరీలు, ట్రాక్టర్ టైర్లు రెండు, ట్రాక్టర్ ఇంచ్ 1, ట్రాక్టర్ చింతకాయ, విద్యుత్ మోటార్లను చోరికి చేసినట్లు పోలీస్‌లు తెలిపారు. వీరిపై వియం. బంజర, వేంసూరు పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి తెలిపారు.

# ఊరూరా హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలి

**- విష జ్వరాలను తక్షణమే అరికట్టాలి**

**- సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు**

పెనుబల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త




ఊరూరా హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి, విష జ్వరాలను తక్షణమే అరికట్టాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెనుబల్లి సిపిఎం కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వైరల్ జ్వరాలతో మండల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, తక్షణమే గ్రామ గ్రామాన ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి విష జ్వరాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంచాయితీల్లో తీవ్ర లోప భూయిష్టంగా ఉందన్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడం వలన దోమలు భీభత్సంగా పెరిగిపోయి ప్రజలు జ్వరాన బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు, చలమాల నరసింహారావు, కండే సత్యం, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి

కల్లూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన పెద్దబోయిన సీతారావమ్మ (64) గురువారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. మృతురాలికి భర్త పెద్దబోయి నర్సయ్య, ముగ్గురు ఆడ పిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్‌కుమార్ సీతారావమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పెద్దబోయిన మల్లేశ్వరరావు, బోబోలు లక్ష్మణరావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, బుర్రి వీరయ్య, కొండలు, వైఎస్‌ఆర్. శ్రీను, బందెల రాధాకృష్ణమూర్తి, బందెల సత్య మాణిక్యాలరావు, పెద్దబోయిన నరసింహారావుతో పాటు గ్రామస్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# భద్రాద్రి రామాలయంలో పూర్ణాహుతి సంప్రోక్షణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో చిత్రకూట మండపంలో శుక్రవారం శ్రీభాగవత సప్తాహం చివరి రోజు కావడంతో పూర్ణాహుతి, సంప్రోక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిత్రకూట మండపంలో హోమం, పూర్ణాహుతి జరిపారు. అనంతరం ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు.




# రోడ్లు మరమ్మతు చేయించండి

**ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి**

సత్తుపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:



సత్తుపల్లి రింగ్‌రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు దెబ్బతినడంతో రాక పోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోడ్డు పై పడిన గుంతలను పూడ్చాల్సిందిగా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి ఈ రింగ్ రోడ్డు వద్ద దెబ్బతిన్న రోడ్డును స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు దెబ్బతిన్న రోడ్డు విషయం గురించి తెలియజేశారు. ఖమ్మం టూ రాజమండ్రి వైపుగా వెళ్లే ఈ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాలు ఈ రహదారి వెంట ప్రయాణిస్తుంటాయి. ఇటీవల కురిసిన వర్షం మూలంగా గోతులమయమైన ఈ రింగ్ సెంటర్ వద్ద వాహనదారులు ప్రయాణించడానికి నానా ఇబ్బందులు పడుతూన్నరని, వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొన ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ఆమె కోరారు.

# నేడు ఆర్టీసిలో డయల్ యువర్ డిఎం

సత్తుపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు మరింత చేరువయే ్యందుకు ప్రయోగాత్మకంగా నేటి నుండి ప్రయాణికుల సౌకర్యార్థం డయల్ యువర్ సత్తుపల్లి డిఎం ప్రోగ్రాంను ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులు వారి యొక్క సమస్యలను శనివారం సాయంత్రం 3. గంటల నుండి 4. గంటల వరకు జరిగే డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో మీ సమస్యలను సెల్: 9959225962 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. సత్తుపల్లి డిపో పరిధిలో ఉన్నటువంటి ప్రయాణికులు ఈ సధావకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని డిఎం కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

తల్లాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ అధికారి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా మండల పరిధిలోని శుక్రవారం అన్నాం ుగూడెం గ్రామానికి చెందిన రంజిత్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్‌పాషా కృషితో ఈ చెక్కు అందించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయనకు యాకుబ్‌పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు... అందరికి రుణమాఫీ జరుగుతుంది

### -మంత్రి తుమ్మల వ్యవసాయశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టం

### -డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు వెల్లడి

*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

రైతులు ఎవ్వరు అధైర్య పడవద్దని...అర్హులైన రైతులు అందరికి రూ.2లక్షలు రుణమాఫీ తప్పక జరుగుతుందని డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు వెల్లడించారు. రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మన జిల్లాకు చెందిన వారు కావడం మనందరి



అదృష్టమని ఆయన చెప్పారు. శుక్రవారం పైనంపల్లి గ్రామం లోని వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి నూతనంగా రుణాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగానే రైతులు అందరికి రుణమాఫీ చేయటం జరుగుతుందని ఆయన చెప్పారు. కార్డులు లేని వారికి కుటుంబ నిర్ధారణ సర్వే ద్వారా జరుగుతుందన్నారు. రూ.2లక్షలు పైగా రుణం ఉన్న వారికి కూడా త్వరలో రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డిసిసిబి నేలకొండపల్లి బ్రాంచ్ మేనేజర్ ఇందు, ఫీల్డ్ ఆఫీసర్ నాగప్రసాదు, పైనంపల్లి మాజీ ఎంపిటిసి మెంబర్ ఉసిరికాయల లక్ష్మయ్య, మాజీ మండల రైతు కన్వీనర్ ఎడవల్లి సైదులు, రైతుబంధు మండల కమిటి మాజీ సభ్యుడు మారగాని పద్మారావు, పైనంపల్లి పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు కలకుంట్ల శ్రీను, సొసైటి సభ్యులు చిట్ల భాస్కరరెడ్డి, చల్లగుండల వెంకట్రామయ్య, వీవేపల్లి నాగేశ్వరరావు, కుక్కల సామేలు, గుండు శ్రీను, సొసైటి సిఇవో జగదీష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల వలన దేహధారుడ్యం పెరుగుతుంది

### -ఎంఇవో బి.రాములు వెల్లడి

*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

విద్యార్థులలో దేహధారుడ్యంను పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని నేలకొండపల్లి ఎంఇవో బి.రాములు వెల్లడించారు. శుక్రవారం బోదులబండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఏ.నిర్మలాకుమారి, బోదులబండ మాజీ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ సూరపనేని రామకృష్ణ, పిఎమ్మార్ ట్రస్టు వైస్ చైర్మన్ ఎస్‌వితార్ పురుషోత్తమరావు, సభ్యులు ప్రగతి, ప్రసాద్, ఎల్‌టిసి ఎస్.రామకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనంత భాగ్యమ్మ, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలలో అల్లరులు పాల్పడే వారి పై కఠినచర్యలు

### -కూసుమంచి సిఐ సంజీవ్ వెల్లడి

*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అల్లరులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు చేపడతామని కూసుమంచి సిఐ సంజీవ్ వెల్లడించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో డిజేలకు అనుమతి లేదని ఆయన చెప్పారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని



ఆయన చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు పోలీసుశాఖ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఉన్న గణేష్ మండపాల నిర్వాహకులు, రాజకీయ పార్టీల నాయకులకు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూసుమంచి సిఐ సంజీవ్ మాట్లాడుతూ గణేష్ మండపాలకు తప్పని సరిగా పోలీసుశాఖ అనుమతి తీసుకోవాలని ఆయన చెప్పారు. మైక్ పర్మీషన్ తప్పని సరిగా ఉండాలన్నారు. గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసే విషయంలో రోడ్లను బ్లాక్ చేయవద్దు, ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించవద్దని ఆయన చెప్పారు. అల్లరులు, ఘర్షణలు లేకుండా భక్తులు అందరు గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, మాజీ ఎంపిటిసి బొడ్డు బొందయ్య, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు గోలుసు రవి, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాలకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులు, పలువురు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి....**

**బాధ్యతగా వ్యవహరించాలి...**

**సిఐ తిరుపతిరెడ్డి, ఎస్సై సాయికుమార్**

*కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతి సామరస్యాన్ని కాపాడుకుంటూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, స్థానిక ఎస్సై బి.సాయికుమార్ కోరారు.సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలన్నారు.నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు.ఉత్సవ నిర్వాహకులు ముందుగానే పోలీస్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు.శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకునే విధంగా ఉత్సవ కమిటీలు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఈ సమావేశంలో దేవెండ్ల రామకృష్ణ, సిరిపురపు రవి, వరికోళ్ళు సైదులు, కనకపుడి వీరస్వామి, చిప్పలపల్లి అంజయ్య, కోలా వెంకటేశ్వర్లు, రాంబాబు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## చార్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రచార పోస్టర్లు ఆవిష్కరణ

### 30 వసంతాల వేడుకను విజయవంతం చేయాలి

### చార్డ్ సంస్థ అధ్యక్షులు సామల బాబు

*కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

చార్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రచార పోస్టర్లను కామేపల్లి మండలంలో శుక్రవారం లాంఛనంగా ఆవిష్కరించారు.ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సామల బాబు ఆధ్వర్యంలో వచ్చే నెల 15న రామకృష్ణాపురం పంచాయతీ



పరిధిలోని హరిచంద్రాపురం గ్రామంలోని చార్డ్ సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్న సంస్థ 30 వసంతాల వేడుక విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ గ్రామీణ అభివృద్ధియే లక్ష్యంగా సంస్థ మూడు దశాబ్దాలుగా అవిరళంగా కృషి చేస్తుందన్నారు.అంతేకాకుండా సామాజిక, వ్యవసాయ,ఆరోగ్య, విద్య, మహిళాభివృద్ధి, వాటర్ షెడ్ నిర్వహణ, సేంద్రియ వ్యవసాయం, అక్షరాస్యత, మహిళాభివృద్ధి, యువజన కార్యక్రమాలు, రైతు ఉత్పత్తిదారుల కంపెనీల ప్రమోషన్, జాతీయ పండుగలు,ఉత్సవాలు,రైతు క్లబ్బులు,వర్షపు నీటి నిల్వలవలన కలిగే ప్రయోజనాలు,రక్తదాన శిబిరాలు,కంటి పరీక్షలు,ఆపరేషన్లు,మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలోనే సంస్థ 30 వసంతాల వేడుకను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.వేడుకలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, రైతులు, గిరిజనులు,లబ్ధిదారులు,మహిళలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎస్.బాబు తో పాటు, వైస్ చైర్మన్ గుడి చుట్టూ రామనాథం, కోఆర్డినేటర్ గుగులోత్ రాందాస్, జర్పుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం షరతులు లేకుండా రుణాలను మాఫీ చేయాలి

### మద్దులపల్లిలో అఖిలపక్షం డిమాండ్

*కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో అఖిలపక్ష నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు.ఈ మేరకు ఏవో బి.తారాదేవికి లిఖితపూర్వకంగా విన్నవించారు.ఎన్నికలకు ముందు తర్వాత చేసిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు.రైతుబంధు, రైతుభరోసా, రైతులకు సరిపడా ఎరువులను అందించాలని కోరారు.రుణాల మాఫీ విషయంలో షరతుల పేరుతో రైతులను రాష్ట్ర ప్రభుత్వం అవస్థలు పాలు చేయడం తగదన్నారు.ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఎటువంటి షరతులు లేకుండా రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని, తిరిగి రుణాలను అందజేసి రైతులను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, మండల ఉపాధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, సీపీఎం రైతు సంఘం నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, సకినాల శ్రీను, ఓపీడీఆర్‌కు చెందిన నాయకులు పోలేబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిర మహిళా శక్తి యూనిట్లపై కలెక్టర్ సమీక్ష





**ఖమ్మం, ఆగస్టు 30, ప్రభాతవార్త:**

ఇందిర మహిళాశక్తి పథకం కింద చేపట్టిన వివిధ యూనిట్లను లబ్దిదారులకు అందజేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ఇందిర మహిళాశక్తి యూనిట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్దాయిలో ఉంటూ మండలవారిగా మహిళా శక్తి పథకం కార్యచరణ చేయాలన్నారు. స్ధానికంగా ఉన్న డిమాండ్‌ను బట్టి యూనిట్ల ఎంపిక చేయాలన్నారు. బ్యాంకు లింకేజ్ రుణాలతో పచ్చళ్ల తయారీ, కిరాణా, మొబైల్ టిఫిన్, టైలరింగ్, మెకానిక్, టిస్టాల్, మెడికల్‌షాపు, ఫర్టిలైజర్ షాప్, మీ సేవ, పాడి పశువుల, పౌల్ట్రీ, లాండ్రి, బ్యూటీపార్లర్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కొరకు లబ్దిదారుల ఎంపిక చేపట్టాలన్నారు. యూనిట్లను నడుపుతూ, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఒకే గ్రామం ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఒకటి కంటే ఎక్కువ ఏర్పాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యూనిట్ క్యాచ్‌మెంట్ ఏరియా లాభదాయకంగా ఉండేలా చూడాలని, మండలాల వారిగా గుర్తించి ఎంపికయిన యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, వారం వారం వారిగా గ్రౌండింగ్ యూనిట్ల లక్ష్యం పెట్టుకొని తదనుగుణంగా కార్యచరణ చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ నుండి యూనిట్లు ఆయా వ్యాపారంలో నిలద్రొక్కుకోవడానికి కొంతకాలం పాటు అధికారులు పర్యవేక్షణ చేస్తూ, సహాయ సహకారాలు అందించాలన్నారు. సృజనాత్మక యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఎంపిక చేసిన లబ్దిదారులు సంపూర్ణంగా అభివృద్ది చెందాలని, ఈ దిశగా వ్యాపార దోరణితో ఎదగాలని, త్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాదాన్యం కల్పించాలని, ఆయన అన్నారు. యూనిట్‌తో అభివృద్ది చెందిన వారి సక్సెస్ స్టోరీస్ ఇతరులకు తెలిసేలా ప్రచారం చేయాలని, దీనితో ఇతరులు ప్రేరణ పొందుతారని కలెక్టర్ తెలిపారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ మహిళాశక్తి పథకంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మహిళా స్వశక్తి సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అందించే రుణాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా, మహిళాశక్తిలో భాగంగా స్వయం సహాయక మహిళా సభ్యులను ప్రోత్సహిస్తూ, ప్రతి మహిళా సభ్యురాలు నెలకు కనీసం రూ.15000వేల వరకు గ్రామంలోనే సంపాదించే విధంగా అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలోని సంఘాలు, గ్రామ సంఘాలను ఏ,బి గ్రేడుల్లో ఉంచాలని, ఇందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డిపిఎంలు, ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతిలేని ఆస్పత్రులు, ల్యాబ్‌లపై చర్యలు తీసుకుంటాం

**- ఆస్పత్రులు, ల్యాబ్‌లకు రిజిస్ట్రేషన్ కోసం అప్లై చేసుకోవాలి**

**- డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :**

అనుమతిలేని అస్పత్రులు, ల్యాబ్‌లపై చర్యలు తీసుకుంటామని అనుమతుల కోసం వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమతులులేని ల్యాబ్‌లను సీజ్ చేయడంతో పాటు ఆస్పత్రులలో సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించని వారికి నోటీసులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని ఆస్పత్రులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. శిశు భ్రూణహత్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రెన్యూవల్ పూర్తైన ఆస్పత్రులు, లాబ్‌ల వారు వెంటనే రెన్యూవల్ కోసం ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఐవో డాక్టర్ బాలాజీ నాయక్, డీటీసీవో డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ శివకుమార్, డీఈఎంవో ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- మండపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**



గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని జిల్లా పరిధిలోని గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించే ందుకు గాను జిల్లా పోలీస్‌శాఖ తరపున గణేష్ నవరాత్రుల మంటపాల నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పలు సూచనలు చేశారు. మంటపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. నిర్వాహకలు ముందుగా తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిసునతన్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్‌లో మంటపాల నిర్వాహకలు పూర్తి వివరాలను నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ధరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని, గణేష్ మంటపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. మంటపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకో వాలని, గణేష్ మంటపాల కోసం విద్యుత్‌వాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలని, గణేష్ మంటపాల నిర్వాహకులు వారి మంటపాల కమిటీ వివరాలు, మంటపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నంబర్‌తో కూడిన ఫ్లెక్సీలను మంటపంలో ఏర్పాటు చేయాలని అన్నారు. వృద్దులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, మంటపాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదని, గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణం మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గణేష్ మంటపంలో 24 గంటలు ఒక వలంటీర్ ఉండే విధంగా చూసుకోవాలని, వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకొని మంటపాల్లో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వలంటీర్లను నియమించాలని, గణేషన మంటపాల వద్ద ఎప్పుడైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో బాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మంటపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేదమన్నారు. మంటపాల్లో ఏదైనా అనుమానా స్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు , వ్యక్తులు కనిపిస్తే తక్షణమే డయల్ 100కు కానీ, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,
భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364